# సమస్యల వలయంలో భారత బాలికలు...!

## (24 జనవరి 'జాతీయ బాలికల దినోత్సవం' సందర్భంగా)

'భిన్నత్వంలో ఏకత్వం' నినాదంతో సాగుతున్న సువిశాల భారతంలో అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, అసమానతల భూతం లాంటి గంభీరమైన పలు సమస్యలు గత 7 దశాబ్దాలుగా స్వతంత్ర భారతదేశాన్ని సవాళ్ళుగా వెంటాడుతూనే ఉన్నాయి. దీనికి తోడుగా భారతదేశంలో లింగ వివక్ష, బాలికల/మహిళా హక్కుల ఉల్లంఘన, బాలికల్ని విద్యకు దూరం చేయడం, ఆడ బిడ్డల్లో పోషకాహారలోపం, అమ్మాయిలకు ఆరోగ్య వసతుల లేమి లాంటి పలు సమస్యలు నేటికీ మనల్ని వెక్కిరిస్తూనే ఉన్నాయి. నేటి బాలికలే రేపటి అమ్మ, ఆలి, గృహిణి, బిడ్డ, సోదరిగా బహు పాత్రల్ని సమర్థవంతంగా తమ విధులను తూచా తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ ఆమె అనారోగ్యాల పాలు అవుతూనే ఉన్నది. బాలికల సమస్యలను గుర్తించడంతో పాటు వాటిని పట్టుదలతో అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలను చర్చించడం, కూతురిని కొడుకుతో సమానంగా పెంచడం లాంటి సామాజిక అంశాల్లో లోతైన అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా 24 జనవరి రోజున 'జాతీయ బాలికల దినోత్సవం' పాటించుట జరుగుతున్నది. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2008 నుంచి నిర్వహిస్తున్న జాతీయ బాలికల దినం సందర్భంగా బాలికల హక్కుల పరిరక్షణ పట్ల అవగాహన కల్పించుట జరుగుతుంది.

### లింగ వివక్ష భూతంలో బాలికలు/ మహిళలు:

గర్భంలో ఆడ శిశువు ఉందని తెలిసి భ్రూణహత్యలకు పాల్పడడంతో మె?దలు అడుగడుగున లింగ వివక్షతో బాలికలను రెండవ శ్రేణి పౌరులుగా భావించడం, లైంగిక వేధింపులు, మానభంగాలు, అత్యాచార హత్యలు, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, పాఠశాల/ఉన్నత విద్యకు దూరం చేయడం, పోషకాహారలోప అనారోగ్యాలు లాంటి సమస్యల వరకు భారత బాలికలు అభాగ్య పౌరులుగా నేటికీ వివక్షకు గురి కావడం జాతికే అవమానకరం. భారత ప్రభుత్వం బాలికల వికాసానికి తీసుకుంటున్న పలు చర్యలు ఆశించిన ఫలితాల్ని ఇవ్వడం లేదు. బాలికల వికాసానికి ప్రథమ అడుగులు ఇంటి నుండే ప్రారంభం కావాలి. అమ్మానాన్నలు కొడుకుతో సమానంగా కూతుర్లను పెంచి పోషించి విద్యాబుద్ధులు నేర్పించాలి. 2015లో భ్రూణ హత్యల కారణంగా 6 ఏండ్ల లోపు బాలల లింగ నిష్పత్తి 1000 : 900 (బాలురు : బాలికలు) మరియు 2011లో 1000 : 918 మాత్రమే ఉ ఒడడం దేశానికి శాపంగా మారనుంది. 2008లో కొన్ని ఉత్తర భారత రాష్ట్రాల్లో ఈ లింగ నిష్పత్తి 1000 : 800 వరకు పడి పోవడం దేశ దౌర్భాగ్యం. మహిళా వివక్షకు నిదర్శనంగా లింగ నిష్పత్తి పడిపోవడం జరిగితే దేశ సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుందని గమనించాలి. లింగ నిష్పత్తి పడిపోకుండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, చట్టవ్యతిరేక అబార్షన్లను కట్టడి చేయడం, ఆడ శిశువు జననాంతర జాగ్రత్తలు, గర్భిణికి పోషకాహార కల్పన లాంటి చర్యలు విధిగా తీసుకోవాలి.

### సంక్షోభంలో భారత బాలికలు:

బాలికలకు పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవాలి. నేటికీ పురుషుల అక్షరాస్యతా రేటు 82 శాతం ఉండగా, మహిళలకు 64 శాతం మాత్రమే ఉన్నది. మహిళా సాధికారతకు, మహిళా విద్యకు ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. మహిళా విద్యతో వారిలో ఆత్మవిశ్వాసం, సంపాదన, గృహ నిర్ణయాల్లో భాగస్వామ్యం, పిల్లల విద్యాభ్యాసం, గృహ ఆరోగ్య పరిరక్షణ లాంటి సానుకూల ఫలితాలు సిద్ధిస్తాయి. గ్రామీణ బాలికల్లో పోషకాహారలోపం, రక్తహీనత, విటమిన్ లోపాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. బాల్యవివాహ వ్యవస్థ నేటికీ జడలు విప్పుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు బాలికల్లో ఒక భారతీయ బాలిక బాల్యవివాహ ఉచ్చులో పడుతోందనే కఠిన వాస్తవాన్ని యూనిసెఫ్ ప్రకటించింది. బాలికలు/యువతులపై అత్యాచారాలు, లైంగిక హింసలు, ఆసిడ్ దాడులు, భ్రూణ హత్యలు, బలవంతపు వ్యభిచార వృత్తులు, గృహ హింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఆడ శిశువును భారంగా భావించడం లాంటి అనేక సమస్యలు గత 10 సంవత్సరాలుగా పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ అన్ని విద్యాలయాల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్ వసతులు కల్పించకపోవడం అత్యంత బాధాకరం.

### బాలికల సమస్యలకు పరిష్కారాలు:

బాలికలకు వైద్య సదుపాయాలు, హక్కుల పరిరక్షణ, గౌరవంతో కూడిన రక్షణలు, ఆర్థిక స్వేచ్ఛ, సాంకేతిక విద్య, మాతాశిశు ఆరోగ్య కేంద్రాలు, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహనలు కలిగించడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. ప్రభుత్వాలు కల్పిస్తున్న 'సేవ్ గర్ల్ చైల్డ్', 'సుకన్య సమృద్ధి యోజన', 'బాలికా సమృద్ధి యోజన', 'బేటీ పడావో బేటీ బచావో', 'కళ్యాణ లక్ష్మి', 'సిబియస్ఈ ఉడాన్', 'నేషనల్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్', 'విద్యలో మహిళలకు రిజర్వేషన్ల' కల్పన లాంటి పథకాల పట్ల అవగాహన కల్పించాలి. ఆడ బిడ్డ పుట్టుకను మహాలక్ష్మి జననంగా భావించాలి. అమ్మాయిలో రేపటి అమ్మను దర్శించాలి. ఆడది అబల కాదని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతున్న ఆదిశక్తి సబల రూపంగా విశ్వసించాలి. అమ్మాయి లేని ఇల్లు నవ్వుల దీపం లేని చిక్కటి చీకటి కమ్మిన గృహంతో సమానమని నమ్ముదాం. అమ్మాయిలను ఆదరిద్దాం, ఆరాదిద్దాం. అమ్మ లేక జననం లేదు, అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మాయిలో చదువుల సరస్వతి, సంపదల లక్ష్మి, ధైర్య దుర్గలను దర్శిస్తూ వారి ఉన్నతికి ఊతం అవుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## తాగునీటి సరఫరాలో ఏపీ బేష్, స్వచ్ఛ జల్ సే సురక్షలో రెండోస్థానం.. ప్రకటించిన కేంద్ర జలశక్తి

అమరావతి: జనవరి 24: కేంద్ర జలశక్తి శాఖ దేశవ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛ జల్ సే సురక్ష కార్యక్రమం అమలులో ఏపీ రెండవ స్థానంలో నిలిచింది. 900 మార్కులకు గాను 598 మార్కులతో తమిళనాడు మొదటి స్థానం దక్కించుకోగా 568 మార్కులతో ఏపీ రెండోస్థానంలో నిలిచింది. గత ఏడాది మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 2 నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న రాష్ట్రాల జాబితాను ఈనెల 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు రోజుల ముందు కేంద్ర జలశక్తి విడుదల చేసింది.

రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కేంద్ర జలశక్తి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సురక్షిత నీటి వాడకంపై ప్రచారం నిర్వహిస్తోంది. తాగునీటి పథకాల నిర్వహణ, నీటి నాణ్యతా పరీక్షలు, సురక్షిత నీటి సరఫరా, ఫ్లోరైడ్, నైట్రేట్ రసాయనాలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఈ-కోలి తరహా బ్యాక్టీరియాలను గుర్తించిన ప్రాంతాల్లో వాటి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు.. తదితర కొలమానాల ఆధారంగా కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి రాష్ట్రాలకు మార్కులు కేటాయించింది.

ఏపీలో 18,393 గ్రామాలకు గాను 17,772 గ్రామాల్లోని తాగునీటి వనరుల వద్దనే నీటి పరీక్షల కిట్లను అందుబాటులో ఉంచినట్టు కేంద్ర జలశక్తి ప్రకటించింది. 1.64 లక్షల పరీక్షలు నిర్వహించి 20,193 చోట్ల కాలుష్య కారకాలను గుర్తించి అవసరమైన ప్రత్యామ్నాయ తాగునీటి వనరులను ఒనగూర్చి ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసినట్టు వెల్లడించింది.

## నిరుద్యోగులకు శుభవార్త.. జొమాటోలో 800ఖాళీలు

హైదరాబాద్, జనవరి 24:నిరుద్యోగులకు శుభవార్తని చెప్పింది జొమాటో.. దేశంలోని 5 లొకేషన్లలో 800 ఖాళీలు ఉన్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ షేర్ చేశారు. ఇంజినీర్స్, ప్రొడక్ట్ మేనేజర్స్, గ్రోత్ మేనేజర్స్ ను నియమించుకోవాలని చూస్తున్నామని తెలిపారు. అలాగే సీఈవోకు చీఫ్ ఆఫ్ స్టాఫ్, జెనరలిస్ట్, ప్రొడక్ట్ ఓనర్, సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ ఇంజినీర్ ను హైర్ చేసుకోనున్నట్లు లింక్డ్ ఇన్ లో పోస్ట్ చేశారు. ఈ ఉద్యోగాలకు సంబంధించి మరిన్ని వివరాలను తెలుసుకోవడానికి దయచేసి నాకు మెయిల్ చేయండి. నేను లేదా నా బృందం మీకు ప్రతిస్పందించడానికి ప్రయత్నిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. అయితే ఎక్కడెక్కడ, ఎన్ని ఖాళీలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం షేర్ చేయలేదు.మరోవైపు "10 నిమిషాలకే డెలివరీ" సర్వీసును జొమాటో ఆపేసింది. ఢిల్లీ, బెంగళూరు, గురుగ్రామ్ ఏరియాల్లో గతేడాది మార్చిలో ప్రయోగాత్మకంగా ఈ సర్వీసును ప్రారంభించింది. కానీ పలు కారణాలతో దాన్ని నిలిపేస్తూ నిర్ణయం తీసుకుంది.పలు పెద్ద సంస్థల్లో ఉద్యోగులని తొలగిస్తుంటే..జొమాటో మాత్రం ఉద్యోగ ప్రకటన ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉంది.

## కొండగట్టు అంజన్న సేవలో పవన్ కళ్యాణ్.. వారాహికి పూజలు



హైదరాబాద్, జనవరి 24:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టుకు చేరుకున్నారు. తన ఎన్నికల ప్రచార రథం వారాహికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వారాహికి పవన్ వాహన పూజ చేయించారు. ఈసందర్భంగా పవన్ ను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొండగట్టు కోలాహలంగా మారింది. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ జనసేన ముఖ్యనేతలతో పవన్ కళ్యాణ్ భేటీ కానున్నారు. కొడిమ్యాల మండలం నాచుపల్లిలో నేతలతో పవన్ సమావేశం ఉండనుంది. నారసింహ క్షేత్రాల సందర్శనలో భాగంగా సాయంత్రం 4 గంటలకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి పవన్ పూజలు చేయనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

అమరావతి: జనవరి 24:రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం లింగారెడ్డి కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం ఆర్టీసీ బస్సు ఢీకొని బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతిచెందారు. మృతులు మార్కాపురం పట్టణం కొండారెడ్డి కాలనీకి చెందిన పర్రె సుబ్బారాయుడు, విభూది మౌలాలిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న పొదిలి సిఐ సుధాకర్, టివిపల్లి ఎస్ఐ ముక్కంటి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విలువ ఆధారిత వైద్యపర్యాటక అభివృద్ధి కోసం ఐటీడీసీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 23:ఆయుర్వేదం ఇతర సాంప్రదాయ వైద్య విధానాలలో విలువ ఆధారిత వైద్యపర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి కలిసి పని చేయడానికి వీలు కల్పించే అవగాహన ఒప్పందంపై పర్యాటక మంత్రిత్వ శాఖకు చెందిన పర్యాటక అభివృద్ధి సంస్థ ( ఐటీడీసీ)తో ఆయుష్ మంత్రిత్వ శాఖ సంతకం చేసింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఐటీడీసీ సీనియర్ అధికారుల సమక్షంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ శశి రంజన్ విద్యార్థి,ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ పీయూష్ తివారి ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఒప్పందం ప్రకారం ఆయుర్వేదం,ఇతర సాంప్రదాయ వైద్య విధానాలపై ఐటీడీసీ అధికారులకు ఆయుష్ మంత్రిత్వ శాఖ అవగాహన కల్పించి, శిక్షణ అందిస్తుంది. పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను గుర్తిస్తారు. గుర్తించిన కేంద్రాలలో ఆయుర్వేదం, ఇతర సాంప్రదాయ వైద్య విధానాలలో విలువ ఆధారిత పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఐటీడీసీకి అందిస్తుంది.

పర్యాటక మంత్రిత్వ శాఖ సూచన మేరకు ' విజ్ఞానంతో కూడిన పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి చారిత్రక వారసత్వ ప్రదేశాలను ఐటీడీసీ గుర్తించి అభివృద్ధి చేస్తుంది. పర్యాటకులకు ఉపయోగపడే చలనచిత్రాలు/ సాహిత్యాన్ని అభివృద్ధి చేస్తారు. ఐటీడీసీ నిర్వహిస్తున్న హోటళ్లలో ఆయుర్వేదం, యోగ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గుర్తిస్తారు. దీనికోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

అవగాహన ఒప్పందం అమలు జరుగుతున్న తీరును ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఐటీడీసీ ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటయ్యే ఒక సంయుక్త బృందం పర్యవేక్షిస్తుంది. మలేషియా, సింగపూర్, థాయిలాండ్ లాంటి దేశాల్లో విలువ ఆధారిత వైద్యపర్యాటక రంగం అమలు జరుగుతున్న తీరును పరిశీలించి భారతదేశంలో విలువ ఆధారిత వైద్యపర్యాటక అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తుంది.

ఇటీవల భారతదేశం అధ్యక్షతన కేరళలోని తిరువనంతపురంలో జరిగిన మొదటి జీ-20 ఆరోగ్య రంగ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో దేశంలో విలువ ఆధారిత వైద్యపర్యాటక రంగం అభివృద్ధికి గల అవకాశాలు, సవాళ్లు చర్చకు వచ్చాయి.

ఇటీవల కాలంలో విలువ ఆధారిత వైద్యపర్యాటక రంగం భారతదేశంలో గణనీయంగా అభివృద్ధి సాధిస్తోంది. ' కోవిడ్ తదనంతర ప్రపంచ సంక్షేమ ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై గ్లోబల్ వెల్ నెస్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రపంచ సంక్షేమ ఆర్థిక వ్యవస్థ 9.9% వార్షిక వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని వెల్లడైంది. ఆయుష్ ఆధారిత ఆరోగ్య సంరక్షణ, సంక్షేమ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 70 బిలియన్ల మేరకు అభివృద్ధి సాధిస్తుందని అంచనా వేశారు.

## సమ్మిట్ ఫర్ డెమోక్రసీకి కొనసాగింపుగా 'టెక్నాలజీ వినియోగం -ఎన్నికల సమగ్రత' అనే అంశంపై ఇసిఐ రెండవ అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, జనవరి 23:భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు శ్రీ అనూప్ చంద్ర పాండే ,,శ్రీ అరుణ్ గోయల్ తో కలిసి 'సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎన్నికల సమగ్రత' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఈ రోజు ప్రారంభించారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించే మూడు సదస్సుల్లో రెండోది అయిన ఈ సదస్సు ఈసీఐ నేతృత్వంలోని కోహోర్ట్ ఆన్ ఎలక్షన్ ఇంటిగ్రిటీ కింద న్యూఢిల్లీలో జరుగుతోంది. తొమ్మిది ఈఎంబీల అధిపతులు/డిప్యూటీ హెడ్స్ లేదా ఎలక్షన్ అథారిటీలతో సహా 16 దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి.

ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ సంస్థల ముందున్న సవాళ్లపై సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈఎంబీల పనితీరుతో సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానంపై కొత్త మీడియా ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో లోతైన ఫేక్ కథనాల ఆందోళనకర ధోరణి సాధారణ లక్షణంగా మారిందని, ఇక్కడ విచ్ఛిన్నకర శక్తులు ప్రజల అభిప్రాయాన్ని మార్చడానికి నిగూఢ నకిలీలను "వాస్తవం" గా పదేపదే ప్రదర్శించడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తాయని ఆయన అన్నారు.గత కాన్ఫరెన్స్ లో తన కీలకోపన్యాసాన్ని గుర్తు చేసుకుంటూ, సోషల్ మీడియా మధ్యవర్తులు తమ అల్గారిథమ్ పవర్ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా, నకిలీ కథనాలను చురుకుగా గుర్తించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని, ముఖ్యంగా ఎన్నికల నిబంధనలు అత్యంత పారదర్శకం గా ఉన్న భారత్ వంటి అధికార పరిధి లో నకిలీ కథనాలు చెల్లుబోవని శ్రీ కుమార్ స్పష్టం చేశారు.

నకిలీ కథనాలకు సమానమైన ప్రాముఖ్యత కలిగిన అధికారికంగా ధృవీకరించిన వాస్తవాలను కనీసం చూపించడానికి ప్లాట్ఫామ్స్ సెర్చ్ ఫలితాలలో సమాన ప్రాధాన్యం లేకపోవడం పై శ్రీ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

నిగూఢ నకిలీ కథనాలను చురుగ్గా గుర్తించే బాధ్యతను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ఉంచడానికి సి ఇ సి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సారూప్యతను ఉపయోగించింది. నేరాలను తమకు నివేదించకపోతే చర్యలు తీసుకోలేమని బోమని ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు చెబితే ఊహించడం కష్టమని, ఇంటెలిజెన్స్ నివారణ వారి బాధ్యత కాదని అన్నారు.

సిఇసీ రాజీవ్ కుమార్ తన ప్రారంభోపన్యాసంలో, ఎన్నికలలో సమగ్రత పారదర్శకతను నిర్ధారించడం,తద్వారా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ పట్ల నమ్మకాన్ని మరింత పెంపొందించడంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కీలకంగా మారిందని చెప్పారు. ఏ ఇ ఎమ్ బి విజయం అయినా మూడు విస్తృత విభాగాలు -ఓటర్లకు నమోదును సులభతరం చేయడం, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సౌలభ్యం , ఎన్నికల నిర్వహణ ,లాజిస్టిక్స్ / భద్రత లో తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పై ఆధారపడి ఉంటుంది.

ఈ సందర్భంగా సీఈసీ శ్రీ కుమార్ మాట్లాడుతూ, దివ్యాంగుల కోసంసీ విజిల్, సాక్షం యాప్, బ్యాటరీతో నడిచే నాన్ నెట్వర్క్ ఈవీఎంలను పది లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాల్లో ఉపయోగించడం ద్వారా ఓటర్లకు సాధికారత లభించిందని, ఎన్నికల తర్వాత సత్వర, విశ్వసనీయమైన ఫలితాలు వచ్చాయని వివరించారు.

'టెక్నాలజీ ఫర్ ఎలక్షన్ అడ్మినిస్ట్రేషన్' అనే అంశంపై జరిగిన తొలి సెషన్ కు భారత ఎన్నికల కమిషనర్ శ్రీ అరుణ్ గోయల్, మారిషస్ ఎలక్టోరల్ కమిషనర్ శ్రీ. మహ్మద్ ఇర్ఫాన్ అబ్దుల్ రెహ్మాన్ సహ అధ్యక్షత వహించారు. ఈ సెషన్ లో ఆర్మేనియా, ఆస్ట్రేలియా, క్రొయేషియా, జార్జియా ఎన్నికల అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఈసీ అరుణ్ గోయల్ మాట్లాడుతూ ,ప్రాథమిక ప్రక్రియలను ఆటోమేట్ చేయడం నుంచి అధునాతన ఎలక్టోరల్ డేటాబేస్ నిర్వహణ వరకు ఎన్నికల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అనివార్యంగా మారిందన్నారు.

94.5 కోట్ల మంది ఓటర్ల డేటాబేస్ నిర్వహణకు,పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ వంటి ఎన్నికల సంబంధిత నిర్ణయాలను సులభతరం చేయడానికి ఎన్నికల సంఘం ఉపయోగిస్తున్న వివిధ సాంకేతిక కార్యక్రమాలను శ్రీ గోయెల్ వివరించారు. రాజకీయ పార్టీలు/ అభ్యర్థులకు సౌలభ్యం కల్పించే సాంకేతిక పరిజ్ఞానం, ఓటర్ల సాధికారత కోసం సీవిజిల్ వంటి యాప్ ల గురించి ప్రస్తావించారు.

ఐఐఐ డీఇఎం డీజీ, సీనియర్ డీఈసీ ధర్మేంద్ర శర్మ రెండు రోజుల సదస్సుకు హాజరైన ప్రతినిధులకు స్వాగతం పలికారు. మారిషస్ ఎలక్టోరల్ కమిషనర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అబ్దుల్ రెహమాన్, ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ ప్రెసిడెంట్ , సి ఇ ఒ ఆంథోనీ బాన్ బరీ, జార్జియా డిప్యూటీ చైర్ పర్సన్, సి ఇ సి శ్రీ గియోర్గి షరాబిడ్జ్, అంగోలా, ఆర్మేనియా, ఆస్ట్రేలియా, చిలీ, క్రొయేషియా, డొమినికా, ఫిజీ, జార్జియా, ఇండోనేషియా, కిరిబాటి, మారిషస్, నేపాల్, పరాగ్వే, పెరూ, ఫిలిప్పీన్స్, సురినామ్ వంటి అంతర్జాతీయ ఐడీఏ, ఈఎంబీల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

సదస్సులో ఈసీఐ రూపొందించిన 'ఎన్నికల్లో టెక్నాలజీ వినియోగంలో గ్లోబల్ ఇనిషియేటివ్స్' బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా ఈఎంబీల అత్యుత్తమ సాంకేతిక విధానాల సమాహారమే ఈ పుస్తకం. ఇ.ఎం.బి.లకు చెందిన అధికారులకు శిక్షణ ,సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఐ.ఐ.ఐ.డి.ఇ.ఎం అభివృద్ధి చేసిన అంతర్జాతీయ శిక్షణా మాడ్యూల్స్ ను కూడా విడుదల చేశారు.

'సమ్మిళిత ఎన్నికల కోసం టెక్నాలజీ సొల్యూషన్స్' అనే అంశంపై రెండో సెషన్ ఎబీ ఐఎఫ్ఇఎస్ ప్రెసిడెంట్ అండ్సి ఇ ఒ అధ్యక్షత వహించారు. ఈ సెషన్ లో ఫిలిప్పీన్స్, అంగోలా నుండి ప్రజెంటేషన్ లు , ఇంటర్నేషనల్ ఐడియా నుండి ప్రతినిధి ఉన్నారు.

'టెక్నాలజీ యాజ్ ఏ ఎనేబుల్ అండ్ ఛాలెంజెస్ ఆఫ్ డిజిటల్ స్పేస్' అనే అంశంపై రేపు జరిగే మూడో సెషన్ కు జార్జియా డిప్యూటీ ఛైర్ పర్సన్ , సీఈసీ, పరాగ్వేలోని ట్రిబ్యునల్ సుపీరియర్ డి జస్టిసియా ఎలక్టోరల్ వైస్ ప్రెసిడెంట్/మినిస్టర్ సహ అధ్యక్షత వహిస్తారు. సెషన్ లో ఇండోనేషియా, ఐ ఎఫ్ ఇ ఎస్ నుండి ప్రజంటేషన్ లు ఉంటాయి.

## మెడికల్ కళాశాల తరగతి గదులకు మంత్రి గంగుల భూమిపూజ



కరీంనగర్, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ మెడికల్ కళాశాల కోసం రూ. 7కోట్లతో తరగతి గదుల నిర్మాణానికి మంగళవారం కొత్తపల్లి విత్తన శుద్ధి క్షేత్రంలో మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి చైర్మన్ రుద్ర రాజులతో కలసి మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. త్వరలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ లను భర్తీ చేసి NMC కీ నివేదిక అందజేస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. కళాశాలకు NMC (నేషనల్ మెడికల్ కమిషన్) అనుమతులు రాగానే అడ్మిషన్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. రెండు, మూడు నెలల్లో ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించి అడ్మిషన్లు ప్రారంభించి ఆగస్టు 2023లో తరగతులు ప్రారంబిస్తామన్నారు. ఈనెల 18తారీఖున NMC (నేషనల్ మెడికల్ కమిషన్ ) బృందం పరిశీలించి వెళ్ళిందని వివరించారు. రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయ సాధన దిశగా ముందడుగు పడిందన్నారు. కరీంనగర్ జిల్లాకు 100 ఎంబిబిఎస్ సీట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తాత్కాలిక గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 7కోట్లు మంజూరు చేసిందని, వీటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో ఐదు మెడికల్ కాలేజీలే ఉన్నాయని, ఇందులో ఉస్మానియా, గాంధీ దవాఖానలు ఉమ్మడి రాష్ట్రం ఏర్పడేకన్నా ముందే స్థాపించారని తెలిపారు. అంటే.. 60 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వ వైద్య కళాశాలలు కేవలం మూడు ఉండేవని స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. మొదటి విడతలో ప్రభుత్వం మహబూబ్‌నగర్, నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేట జిల్లాల్లో నాలుగు, రెండో విడతగా.. మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డి జిల్లాల్లో 8 వైద్య కళాశాలలను ఏర్పాటు చేసింది. వీటిల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇప్పుడు మూడోవిడతగా మరో 8 వైద్య కాలేజీలు మంజూరు చేసిందన్నారు. తద్వారా రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల సంఖ్య 25కు పెరుగనుందన్నారు. ఇందులో 20 కాలేజీలను ఎనిమిదేండ్లలోనే ఏర్పాటు చేయడం సీఎం కేసీఆర్ దార్శనికతకు నిదర్శనమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## ఆమె భద్రతకు భరోసా..



హైదరాబాద్, జనవరి 24: మహిళల భద్రతలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సురక్షితమని డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో మహిళా డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రతా విభాగం కార్యకలాపాలపై డీజీపీ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీకు మార్ మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల భద్రతకై తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని పేర్కొంటూ ఈ విషయంలో సమర్థవంతంగా వ్యవహరిస్తున్న మహిళా భద్రతా విభాగం డీజీ శిఖా గోయల్, డీఐజీ సుమతిని డీజీపీ ప్రశంసించారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి పోలీస్ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉ ఒదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 750 పోలీస్‌స్టేషన్లలో మహిళా డెస్క్‌లు (డబ్ల్యుహెచ్‌డీ) పని చేస్తున్నాయని, మిగిలిన పోలీస్ స్టేషన్లలో కూడా ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు.

మహిళల భద్రతపై ఇప్పటికే సంస్థాగతంగా ఉన్న మెకానిజంలను ఒకే సాంకేతిక ప్లాట్‌ఫాం కిందికి తీసుకురావడం ద్వారా మరింత సమర్థంగా మహిళలపై జరిగే నేరాలను అరికట్టవచ్చని చెప్పారు. మహిళల భద్రతా విభాగానికి అందే ఫిర్యాదుల పరిష్కారంపై పిటిషనర్ల స్పందనను తెలుసుకునేందుకు స్వతంత్రంగా పని చేసే 24గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రస్తుతం 12 యూనిట్లలో భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని, మిగిలిన జిల్లాల్లో కూడా నిర్ణీత గడువులోగా అందుబా టులోకి తేస్తామన్నారు. 25 ట్రై కమిషనరేట్ పరిధుల్లో గృహహింస బాధితులకు కౌన్సెలిం గ్ సేవలను చేపట్టేందుకు సాధికారత కేంద్రం (సీడబ్ల్యుఇ డబ్ల్యు) త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భరోసా కేంద్రాల ద్వారా లైంగిక నేరాల కేసుల విచారణను పర్యవేక్షించడం వల్ల 2022లో 23 కేసుల్లో నేరారోపణలు నిర్ధారించడం జరిగిందన్నారు. ఇంకా క్రమపద్ధతిలో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 30 యూనిట్లలో పనిచేసే యాంటీ హ్యూమన్ ట్రాఫి?కింగ్ యూనిట్లను హాట్ స్పాట్లను గుర్తించడం, తిరిగి నేరాలకు పాల్పడే నేరస్తుల డేటా బేస్‌ను ప్రత్యేకంగా రూపొందిం చాలని డీజీపీ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో ఈవ్ టీజింగ్‌తో పాటు వివిధ రకాల నేరాలను అరికట్టడంలో షీటీంలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు.

ఫిర్యాదులను స్వీకరించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. 2022లో షీ టీంలకు 6157 ఫిర్యాదులు రాగా, వాటిలో 521 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని, 13,471 అవగాహన శిబిరాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేరాల నివారణపై సమర్థవంతంగా పనిచేసే అధికారులను గుర్తించి రివార్డులు ఇవ్వాలని డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు.

# రాజస్థాన్‌లోని కోటాలో రెండు రోజుల "కృషి-మహోత్సవ్: ప్రదర్శని ఏవం ప్రశిక్షణ్"ను నిర్వహించనున్న వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 23:రాజస్థాన్ వ్యవసాయ శాఖ సహకారంతో కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న రెండు రోజుల "కృషి-మహోత్సవ్: ప్రదర్శని ఏవం ప్రశిక్షణ్" జనవరి 24-25 తేదీలలో జరగనుంది. రాజస్థాన్‌లోని కోట డివిజన్‌ని వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి రంగంలో అగ్రగామిగా మార్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కోటాలోని దసరా గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా, కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి, కేంద్ర పశుసంవర్ధక ఉ మత్స్య శాఖ సహాయ మంత్రి డాక్టర్.సంజీవ్ బల్యాన్, రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయం మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ లాల్‌చంద్ కటారియా, మరియు రాజస్థాన్ సహకార శాఖ సహాయ మంత్రి శ్రీ ఉదయ్‌లాల్ అంజన ప్రారంభ వేడుకలో పాల్గొంటారు. వీరితో పాటు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ, భారత వ్యవసాయ పరిశోధన మండలి సీనియర్ అధికారులు, సుమారు 35,000 మంది రైతులు, అగ్రి స్టార్టప్‌లు, కార్పొరేట్ బ్యాంకర్లు, ఎక్స్‌టెన్షన్ వర్కర్లు, ప్రైవేట్ వ్యవసాయ సంస్థల ఉద్యోగులు కూడా హాజరు కానున్నారు.

కృషి మహోత్సవ్‌లో నిర్వహించే ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ఎగ్జిబిటర్ల ద్వారా ప్రచారం చేయనున్నారు. అలాగే, వ్యవసాయానికి సంబంధించిన వివిధ ఇన్‌పుట్‌ల సరఫరాకు సంబంధించిన ప్రైవేట్ రంగ కంపెనీలు/సంస్థలు తమ ఉత్పత్తులను స్టాళ్ల ద్వారా ప్రదర్శిస్తాయి. ఈ ఎగ్జిబిషన్‌లో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అందించేందుకు 150 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో స్టార్టప్‌ల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని 75 స్టార్టప్‌ల స్టాళ్లను ఏర్పాటు చేయడం ఈ ఎగ్జిబిషన్‌లోని ప్రధానాంశాల్లో ఒకటి.

ఈ కృషి మహోత్సవ్‌లో వ్యవసాయం, ఉద్యానవనం మరియు పశుపోషణకు సంబంధించిన అంశాలపై సుమారు 5,000 మంది రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం కూడా రెండు సెషన్లలో నిర్వహించబడుతుంది. రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిపై ప్రత్యేక వర్క్‌షాప్ కూడా నిర్వహిస్తున్నారు. వ్యవసాయ పరిశోధనా సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ మండల కేంద్రాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖలోని అధికారులు మరియు ఉద్యోగులతో పాటు సుమారు 35,000 మంది రైతులు ఈ రెండు రోజుల గ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు.

వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడానికి మరియు ఆధునిక వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి ఆసక్తి ఉన్న రైతులను మరింత ఎక్కువగా పాల్గొనేలా చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత. వ్యవసాయాన్ని లాభదాయకమైన వ్యాపారంగా మార్చేందుకు అధునాతన వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ, కొత్త వ్యవసాయ సాంకేతికత మరియు అధునాతన వ్యవసాయ యంత్రాలను అనుసరించడానికి రైతులందరికీ ప్రోత్సాహం మరియు శిక్షణను ఈ కార్యక్రమంలో ఇవ్వబడుతోంది.

లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా, కేంద్ర వ్యవసాయ ఉ రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ మరియు కేంద్ర పశుసంవర్ధక ఉ మత్స్య శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా, కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే మరియు రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ, మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ లాల్‌చంద్ కటారియా ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఎప్పటికప్పుడు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మరియు రైతుల ఆదాయాన్ని పెంపొందించడంలో సహాయం చేయడానికి మరియు వ్యవసాయాన్ని సుస్థిరంగా మార్చడానికి ఈ ప్రాంత రైతులకు సరైన దిశానిర్దేశం చేయడం చాలా ముఖ్యం.

# ఆధార్ ప్రామాణీకరణను నిర్వహించడానికి ముందు నివాసితుల సమాచార సమ్మతి పొందండి

న్యూఢిల్లీ, జనవరి 24:ఆధార్ ప్రామాణీకరణలను నిర్వహించే ముందు ఎంటిటీలు నివాసితుల తన సమాచార సమ్మతిని కాగితంపై లేదా ఎలక్ట్రానిక్‌గా పొందవలసి ఉంటుంది. దీనికి సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడీఏఐ) రిక్వెస్టింగ్ ఎంటిటీలకు (ఆర్‌ఈలకు) కొత్త మార్గదర్శకాలలో వెలుగులోకి తెచ్చింది. నివాసితులు డేటా రకం మరియు ఆధార్ ప్రామాణీకరణల ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోవడానికి యుఐడీఏఐ ఆన్‌లైన్ ప్రామాణీకరణలను నిర్వహించేలా చూసుకోవాలని ఆర్‌ఈలనుకోరింది, ఆర్‌ఈలు తీసుకున్న సమ్మతితో సహా ప్రామాణీకరణ లావాదేవీల లాగ్‌లు ఆధార్ నిబంధనలలో నిర్దేశించిన కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంచబడతాయని సంస్థ నొక్కి చెప్పింది. పేర్కొన్న కాల వ్యవధి ముగిసిన తర్వాత అటువంటి లాగ్‌ల ప్రక్షాళన ఆధార్ చట్టం మరియు దాని నిబంధనల ప్రకారం జరుగుతుంది. నివాసితులకు ఆధార్ ప్రమాణీకరణ సేవలను అందించడంలో ఆర్‌ఈలు నిమగ్నమై ఉన్నాయి. ప్రామాణీకరణ ప్రయోజనం కోసం సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపోజిటరీకి ఆధార్ నంబర్ మరియు డెమోగ్రాఫిక్/బయోమెట్రిక్ ఓటీపీ సమాచారాన్ని సమర్పించడానికి ఆర్‌ఈలు బాధ్యత వహిస్తాయి. ఖీఇ లు నివాసితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని మరియు ప్రామాణీకరణ లావాదేవీల కోసం ఉపయోగించబడుతున్న ఆధార్ నంబర్‌ల భద్రత మరియు గోప్యత గురించి వారికి హామీ ఇవ్వాలని యుఐడీఏఐ ప్రధానంగా తెలిపింది. నివాసితులచే అనుమానిత, లేదా ఏదైనా ప్రామాణీకరణ ఆపరేటర్ ద్వారా ఏదైనా రాజీ లేదా మోసం వంటి ధ్రువీకరణలకు సంబంధించి ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి సమాచారం అందితే వెంటనే యుఐడీఏఐ కి నివేదించాలని అథారిటీ ఆర్‌ఈ లను కోరింది. ఆర్‌ఈలు సాధారణంగా ఆధార్ నంబర్‌లోని మొదటి 8 అంకెలను మూసి వేయకుండా చేయకుండా లేదా సవరించకుండా భౌతిక లేదా ఎలక్ట్రానిక్ రూపంలో ఆధార్‌లను నిల్వ చేయకూడదు. యుఐడీఏఐ నిర్దేశించిన పద్ధతిలో మాత్రమే ఆధార్ నంబర్‌ను నిల్వ చేయడానికి ఆర్‌ఈలకు మార్గనిర్దేశం చేయడమైంది. నివాసితుల కోసం సమర్థవంతమైన ఫిర్యాదుల నిర్వహణ విధానాలను అందించాలని, చట్టం మరియు నిబంధనల ప్రకారం అవసరమైన ఏదైనా భద్రతా ఆడిట్ కోసం యుఐడీఏఐ మరియు దాని ద్వారా నియమిఇతర ఏజెన్సీలతో సహకరించాలని ఆర్‌ఈ లను కోరింది

# సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్-2023

న్యూఢిల్లీ, జనవరి 24:2023 సంవత్సరానికి సంబంధించి ఒడిశా స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఓఎస్‌డిఎంఏ) మరియు మిజోరాం లోని లుంగ్లీ ఫైర్ స్టేషన్ (ఎల్‌ఎఫ్‌ఎస్), విపత్తు నిర్వహణలో వారి అద్భుతమైన పనికి గాను సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్-2023కి ఎంపిక చేయబడ్డాయి.

విపత్తు నిర్వహణ రంగంలో భారతదేశంలోని వ్యక్తులు మరియు సంస్థలు అందించిన అమూల్యమైన సహకారాన్ని మరియు నిస్వార్థ సేవలను గుర్తించి, గౌరవించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ అనే వార్షిక అవార్డును ఏర్పాటు చేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి అయిన జనవరి 23న ప్రతి సంవత్సరం ఈ అవార్డును ప్రకటిస్తారు. ఈ అవార్డు కింద సంస్థ అయితే రూ. 51 లక్షలు మరియు సర్టిఫికేట్ వ్యక్తి అయితే రూ. 5 లక్షలు మరియు సర్టిఫికేట్ అందిస్తారు. కేంద్ర హోం మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశంలో విపత్తు నిర్వహణ పద్ధతులు, సంసిద్ధత, ఉపశమనం మరియు ప్రతిస్పందన విధానాలను గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణనష్టం గణనీయంగా తగ్గింది.

2023 సంవత్సరం అవార్డు కోసం, జూలై 1, 2022 నుండి నామినేషన్లు అభ్యర్థించబడ్డాయి. 2023 సంవత్సరానికి సంబంధించిన అవార్డు పథకం ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయబడింది. అవార్డు పథకానికి ప్రతిస్పందనగా సంస్థలు మరియు వ్యక్తుల నుండి 274 చెల్లుబాటు అయ్యే నామినేషన్లు స్వీకరించబడ్డాయి.

విపత్తు నిర్వహణ రంగంలో 2023 అవార్డు విజేతల అత్యుత్తమ పని సారాంశం క్రింది విధంగా ఉంది:

సూపర్ సైక్లోన్ తర్వాత 1999లో ఒడిశా స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఓఎస్‌డిఎంఏ) స్థాపించబడింది. ఓఎస్‌డిఎంఏ ఒడిశా డిజాస్టర్ రెస్పాన్స్ యాక్షన్ ఫోర్స్ (ఓడిఆర్‌ఏఎఫ్), మల్టీ-హాజర్డ్ ఎర్లీ వార్నింగ్ సర్వీస్ (ఎంహెచ్ఈడబ్ల్యుఎస్) ఫ్రేమ్‌వర్క్ మరియు "స్టార్క్" (సిస్టమ్ కోసం) అత్యాధునిక సాంకేతికతతో కూడిన వెబ్/స్మార్ట్‌ఫోన్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో పాటు పలు కార్యక్రమాలను ప్రారంభించింది. డైనమిక్ రిస్క్ నాలెడ్జ్ ఆధారంగా విపత్తు ప్రమాద సమాచారాన్ని అంచనా వేయడం, ట్రాకింగ్ చేయడం మరియు అప్రమత్తం చేయడం జరుగుతుంది. ఓఎస్‌డిఎంఏ వివిధ తుఫానులు, హుద్‌హుద్ (2014), ఫణి (2019), అంఫాన్ (2020) మరియు ఒడిశా వరదలు (2020) సమయంలో సమర్థవంతమైన ప్రతిస్పందనను అందించింది. 381 సునామీ పీడిత గ్రామాలు/వార్డులు మరియు తీరప్రాంతం నుండి 1.5 కి.మీ దూరంలో ఉన్న 879 బహుళ ప్రయోజన తుఫాను/వరద షెల్టర్‌లలో కమ్యూనిటీ పునరుద్ధరణను నిర్మించడంలో విపత్తు సంసిద్ధత కార్యక్రమాలను ఓఎస్‌డిఎంఏ నిర్వహించింది.

మిజోరాంలోని లుంగ్లీ అగ్నిమాపక కేంద్రం 24 ఏప్రిల్ 2021న లుంగ్లే పట్టణాన్ని చుట్టుముట్టిన జనావాసాలు లేని అటవీ ప్రాంతాల్లో 10 కంటే ఎక్కువ గ్రామాలకు వ్యాపించిన భారీ అడవి మంటలపై సమర్థవంతంగా స్పందించింది. స్థానికుల సహాయంతో లుంగ్లీ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది 32 గంటలకు పైగా నిరంతరం పనిచేశారు. ఆ సమయంలో వారు నివాసితులకు అక్కడికక్కడే శిక్షణను అందించారు.

మంటలను ఆర్పడంలో అగ్నిమాపక మరియు అత్యవసర సిబ్బంది సాహసోపేతమైన, ధృడమైన మరియు సత్వర ప్రయత్నాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు మరియు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా నిరోధించబడింది.

# సామాజిక వ్యవసాయ ఆస్తుల కల్పన కోసం వ్యవసాయ రంగంలోని ప్రాజెక్టులకు వ్యవసాయ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ మూలధన సమీకరణ రూ.30,000 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 24:అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎఐఎఫ్) అమలులోకి వచ్చిన రెండున్నరేళ్లలో, ఏ ఐ ఎఫ్ కింద వ్యవసాయ మౌలిక సదుపాయాల రంగంలోని ప్రాజెక్టుల కోసం ఈ పథకం రూ.30,000 కోట్లకు పైగా సమీకరించింది రూ.15,000 కోట్ల మొత్తంను మంజూరు చేసింది. ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఇతర పథకాలతో కలిపి సీ జీ టీ ఎం ఎస్ ఈ (అఉటూఇ) ద్వారా రుణ హామీ మద్దతు తో రూ.2 కోట్ల వరకు రుణం, 3% వడ్డీ రాయితీ మద్దతు సౌకర్యం అందించే పథకం. ఏ ఐ ఎఫ్ రైతులకు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలకు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఈఖులు), స్వయం సహాయక బృందాలు (ూఉఉలు), ఉమ్మడి బాధ్యత బృందాలు (ఏఉలు) మొదలైన అనేక ఇతర రైతు సంఘాలకు మరియు పంట అనంతర నిర్వహణ మౌలిక సదుపాయాలు సృష్టించేందుకు అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. అలాగే దేశవ్యాప్తంగా సామాజిక వ్యవసాయ ఆస్తిని నిర్మిస్తుంది.

వినియోగదారుల అవసరాలకు మరియు రైతుల నుండి ప్రాథమిక ప్రాసెస్ చేసిన కూరగాయల సరఫరాకు మధ్య డిమాండ్ సరఫరా అంతరాన్ని అర్థం చేసుకున్న కర్ణాటకలోని మాండ్యా జిల్లాకు చెందిన యోగేష్ సిబి కూరగాయల కోసం ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నాడు. ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న మద్దతు కోసం వెతుకుతున్నప్పుడు, అతను 2020 సంవత్సరంలో ఏ ఐ ఎఫ్ పథకాన్ని గురించి తెలుసుకున్నాడు. అతను రూ.1.9 కోట్ల రుణం కోసం ఏ ఐ ఎఫ్ పోర్టల్‌లో దరఖాస్తు చేశాడు. దరఖాస్తు వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా ధృవీకరించబడింది డిసెంబర్ 2020లో బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా చాలా త్వరగా రుణం మంజూరు అయ్యింది. ఏ ఐ ఎఫ్ సహాయంతో అతను తన కల ను సాకారం చేసుకోగలిగాడు ఏరియెంట్ వెజ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉనికిలోకి వచ్చింది. ఏ ఐ ఎఫ్ కింద అందించబడిన వడ్డీ రాయితీ ద్వారా అతను కేవలం 5.45% ప్రభావవంతమైన వడ్డీ రేటు (ఖీనీఏ) వద్ద రుణం పొందగలిగాడు, ఇది బహిరంగ మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ. ప్రస్తుతం, ఏరియంట్ వెజ్ 250 మందికి పైగా స్థానిక రైతులకు విత్తనాలు మరియు నాణ్యమైన కూరగాయలను పండించే సాంకేతికతను అందించడం ద్వారా వారికి మద్దతునిస్తుంది, ఆపై వారు రైతుల నుండి పంట దిగుబడిని సరసమైన ధరకు సేకరిస్తారు, రోజువారీగా తుది వినియోగదారుని చేరుకోవడానికి ముందువాటిని శుభ్రం చేసి, క్రమబద్ధీకరించి, గ్రేడింగ్ చేసి, ప్రాసెసింగ్ సెంటర్‌లో ప్యాక్ చేస్తారు.

అదేవిధంగా, మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాకు చెందిన ఆనంద్ పటేల్ అనే రైతు వ్యవసాయంలో యాంత్రీకరణ యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతను ముఖ్యంగా వ్యవసాయ యంత్రాలు గిట్టుబాటు ధరలో అందుబాటు లో లేని చిన్న మరియు సన్నకారు రైతుల దురవస్థలను గ్రహించారు. అతను హైటెక్ హబ్‌ను స్థాపించాడు, అక్కడ వ్యవసాయ యంత్ర పరికరాలను స్థానిక రైతులకు అద్దె ప్రాతిపదికన అందించారు. ఈ హైటెక్ హబ్‌లో కంబైన్ హార్వెస్టర్, థ్రెషర్, లేజర్ ల్యాండ్ లెవలర్, ట్రాక్టర్లు, జీరో టు సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, మల్చర్ మొదలైన వాటితో సహా 12 వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి, దీని ధర సుమారు రూ. 60.82 లక్షలు మిస్టర్ పటేల్ లాంటి రైతుకు ఈ మొత్తం చాలా పెద్దగా అనిపించింది. కానీ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ తో పాటు ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు కలిపి , పటేల్ కేవలం 5.4% వడ్డీ రేటుతో రూ. 45.62 లక్షలు రుణాన్ని అలాగే మంత్రిత్వ శాఖ యొక్క సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ూఓంఓ) పథకం కింద మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 40% మూలధన రాయితీ ప్రయోజనం కూడా పొందారు. ఇప్పుడు అతను 100 మందికి పైగా చిన్న మరియు సన్నకారు రైతులకు ఈ యంత్రాల సేవలను అందిస్తున్నాడు, ఇది వారికి చాలా శ్రమ, సమయం మరియు డబ్బు ఆదా చేయడంలో సహాయపడింది.

ఏ ఐ ఎఫ్ 20,000 కంటే ఎక్కువ మంది లబ్ధిదారులలో యోగేష్ మరియు ఆనంద్ ఇద్దరు ఉన్నారు, వారి జీవితాలను సాఫల్యం చేయడానికి మరియు వ్యవసాయ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోవాలనే వారి కల ఏ ఐ ఎఫ్ మద్దతు ద్వారా నిజమైంది. ఏ ఐ ఎఫ్ చాలా అవసరమైన వ్యవసాయ మౌలిక సదుపాయాలను సృష్టించడం మరియు ఆధునీకరించడం ద్వారా భారతీయ వ్యవసాయం యొక్క దృశ్యాన్ని నిశ్శబ్దంగా మారుస్తోంది. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లు పంట అనంతర నష్టాలను తగ్గించడంలో, వ్యవసాయ ప్యాకేజీ మరియు పద్ధతులను ఆధునీకరించడంలో మరియు రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరను పొందడంలో సహాయపడతాయి.అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) 8 జూలై 2020న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యొక్క దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వంలో, పంట దిగుబడి అనంతర మౌలిక సదుపాయాలు నిర్వహణ మరియు సామాజిక వ్యవసాయ ఆస్తుల కల్పన కోసం ప్రారంభించబడిన ఫైనాన్సింగ్ సదుపాయం. ఈ పథకం కింద, 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1 లక్ష కోట్లు పంపిణీ వడ్డీ రాయితీ మరియు క్రెడిట్ గ్యారెంటీ సహాయం 2032-33 సంవత్సరం వరకు ఇవ్వబడుతుంది.

# ఆర్థిక సంక్షోభంలో జగన్ ప్రభుత్వం.. కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్



అమరావతి: జనవరి 24: రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవుసిన్హ్ చౌహన్ అన్నారు. మంగళవారం కర్నూల్ నగరంలో ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధిష్టానం నిర్ణయం మేరకు కేంద్ర మంత్రులు పార్లమెంట్ స్థానాలలో పర్యటించాలని ఆదేశించారు. జగన్ మంచి పరిపాలన ఇవ్వడంలో విఫలం అయ్యారన్నారు. ఇక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలుస వెళున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవచ్చు అన్నారు. కేంద్ర నుంచి వచ్చిన ఫండ్స్ ను పేరు మార్చి డబ్బులు వాడుకుంటున్న ఘనత జగన్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి ఇచ్చిన నిధులను ఈ ప్రభుత్వం కనీసం సమాచారం ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెలకొందని, ప్రస్తుతం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి నెలకొంది అన్నారు. ప్రజాస్వామ్యానికి ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవహార ధరణితో ప్రజలపై భారం పడుతుందనీ మండిపడ్డారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ కి ఒక్క సీట్ కూడా రాదన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీకి రాష్ట్ర ప్రజలు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. కేంద్రం లక్షలలో ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి నిధులు ఇచ్చిన ఈ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేయలేదు.కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. కేంద్రం ఇస్తున్నా నిధులను ఈ ప్రభుత్వం వాడుకోవడం లేదు.ఆయుష్మన్ కార్డు ఇవ్వకుండా ఆరోగ్య శ్రీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రం ఇండస్ట్రియల్ కారిడార్ కేంద్రం ఇచ్చింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేదన్నారు.మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ డిక్లరేషన్ లో ఏం చెప్పాం దానికి తగ్గట్లుగా కేంద్ర ప్రభుత్వం చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సిద్దేశ్వరం వద్ద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్ట్ గురించి ప్రజలు అడుగుతున్నారు?. తీగెల వంతెన కాకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ కావని ప్రజల నుంచి డిమాండ్ ఉంది.దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో సహకారం ఇస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో ఉంటూ పనిచేస్తుంది..కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకని పేరు మార్చి వాడుకుంటున్నారు,దీనిపై కేంద్రం సీరియస్ గా ఉందన్నారు. మేం ముందుగానే చెక్ డ్యాం కమ్ బ్రిడ్జి కట్టాలని కట్టాలని కోరాము.బ్రిడ్జి నిర్మాణం పై మూడు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ డ్యాం గురించి ముందుకు రావడం లేదు?.జనసేన,బీజేపీ సంభందాలు ఇప్పటివరకు బాగా ఉన్నాయి?అప్పటి పరిస్థితులను బట్టి బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.అధిష్టానం క్లియర్ గా చెప్పారు జనసేనతో కలిసి ఉన్నామని స్పష్టం చేశారు.

# 2023 జనవరి 27 నుంచి 31 వరకు ముంబైలో ఎస్సిఓ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 24:జాతీయ చలన చిత్ర అభివృద్ధి సంస్థ సహకారంతో ముంబైలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 2023 జనవరి 27 నుంచి 31వ తేదీ వరకు షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ చలన చిత్రోత్సవాన్ని నిర్వహిస్తోంది. భారతదేశ అధ్యక్ష పదవికి గుర్తు గా షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ చలన చిత్రోత్సవాన్నినిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చలన చిత్రోత్సవం వివరాలను సమాచార, ప్రసార శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి నీరజా శేఖర్మీడియాకు వివరించారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల మధ్య సినిమా రంగ భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడం వివిధ దేశాల సంస్కృతుల మధ్య వారధిగా పనిచేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంతో పాటు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు బలపడతాయని అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న చిత్రాలను కాహళ చిత్రోత్సవంలో ప్రదర్శిస్తారని అన్నారు. బిన్న సంస్కృతులు కలిగి ఉన్న దేశాల్లో నిర్మాణం అయిన చిత్రాలను వీక్షించి ప్రేక్షకులకు విభిన్న సంస్కృతులపై అవగాహన కలుగుతుందన్నారు.సభ్య దేశాల ప్రజలు ఒకరినొకరు తెలుసుకునేందుకు ఈ చిత్రాలు ఒక వేదికగా ఉంటాయని ఆమె తెలిపారు.

పోటీ, పోటీయేతర ప్రదర్శనలలో ఎస్సిఓ దేశాల చిత్రాల ప్రదర్శన ఉంటుందని శ్రీమతి శేఖర్ వివరించారు.చలనచిత్ర ప్రదర్శనలతో పాటు చలన చిత్రోత్సవంలో మాస్టర్-క్లాస్‌లు,చర్చాగోష్ఠులు, దేశం, రాష్ట్ర పెవిలియన్‌లు, ఫోటో, పోస్టర్ ఎగ్జిబిషన్‌లు, హస్తకళల ప్రదర్శనశాలలు లాంటి కార్యక్రమాలు ఉంటాయి.

అధ్యక్ష హోదాలో భారతదేశం వ్యవహరిస్తున్న సమయంలో నిర్వహిస్తున్న ఎస్సిఓ చలన చిత్రోత్సవం భారతదేశంలో నిర్మించిన ఒక చలనచిత్రం ప్రపంచ ప్రీమియర్ షోతో ప్రారంభమవుతుంది. ప్రారంభ వేడుక 2023 జనవరి 27 న ముంబైలోని ఎన్సిపీఏ జంషెడ్ భాభా థియేటర్‌లో జరుగుతుంది

చలన చిత్రోత్సవంలో చిత్రాల ప్రదర్శనలు ముంబైలోని రెండు ప్రదేశాలలో జరుగుతాయి, పెడ్డర్ రోడ్‌లోని ఫిల్మ్ డివిజన్ కాంప్లెక్స్‌లోని 4 ఆడిటోరియంలు, వర్లీలోని నెహ్రూ ప్లానిటోరియం బిల్డింగ్‌లోని 1 జాతీయ చలన చిత్ర అభివృద్ధి సంస్ థియేటర్ లో చిత్రాలను ప్రదర్శిస్తారు.

.

ఎస్సిఓ సభ్య దేశాలు మాత్రమే పోటీ విభాగంలో పాల్గొంటాయి. ఈ విభాగంలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, ఉత్తమ నటుడు (పురుషుడు), ఉత్తమ నటి (మహిళ), ఉత్తమ దర్శకుడు (ఫీచర్ ఫిల్మ్), స్పెషల్ జ్యూరీ అవార్డు వంటి పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రధానం చేస్తారు..

పోటీయేతర విభాగంలో ఎస్సిఓ సభ్య దేశాలతో సహా పరిశీలక దేశాలు, చర్చల్లో పాల్గొనే దేశాలు ఈ క్రింది విభాగాల్లో పోటీ పడతాయి.

చేతన్ భకుని రూపొందించిన షార్ట్ ఫిల్మ్ జుగల్‌బందీ లను ప్రదర్శిస్తారు.అంతేకాకుండా తిరిగి నిర్మించిన కళాత్మక చిత్రాలు శత్రంజ్ కే ఖిలాడి (1977, హిందీ), సువర్ణరేఖ (1965, బెంగాలీ), చంద్రలేఖ (1948, తమిళం), ఇరు కొద్దుల్ (1969, తమిళం) చిదంబరం (1985, మలయాళం)లను చలన చిత్రోత్సవంలో ప్రదర్శిస్తారు.

ఎస్సిఓ అధికారిక భాషలుగా గుర్తింపు పొందిన రష్యన్, చైనీస్ భాషలు చలన చిత్రోత్సవం అధికారిక భాషలుగా ఉంటాయి. భారతదేశంలో ఆతిథ్యం ఇస్తున్నందున చిత్రోత్సవంలో క్రియాత్మక భాషగా ఇంగ్లీష్ కూడా చేర్చబడుతుంది. జ్యూరీ మరియు స్థానిక ప్రేక్షకుల ప్రయోజనం కోసం ప్రదర్శించబడే చలనచిత్రాలను ఆంగ్లంలో డబ్ చేయడం లేదా ఉప శీర్షికలు అందించడం అవసరం.

చలన చిత్రోత్సవానికి హాజరయ్యే భారతీయ చలనచిత్ర ప్రముఖులతో పాటు ఎస్సిఓ దేశాలకు చెందిన ప్రముఖ చిత్రనిర్మాతలు, నటీనటులు "మాస్టర్‌క్లాసెస్' , 'ఇన్ కన్వర్సేషన్' కార్యక్రమాల్లో పాల్గొంటారు. యానిమేషన్ రంగం చరిత్రకు సంబంధించి పరిశ్రమ నిపుణులతో చర్చా గోష్టి కార్యక్రమం ఉంటుంది. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్‌ల సహాయంతో 'షాట్‌ని సృష్టించడం' లాంటి అంశాలు చర్చకు వస్తాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సహాయంతో చలనచిత్ర పంపిణీలు, థియేటర్ భాషా అనువాదాల ముఖచిత్రాన్ని మార్చడంపై కూడా కొన్ని సదస్సులు జరుగుతాయి.

ఎస్సిఓ ఫిల్మ్ ఫెస్టివల్ పోర్టల్ : ఆన్‌లైన్ లో ప్రతినిధులు నమోదు చేసుకోవచ్చు. పెడ్డర్ రోడ్ ముంబైలోని ఫిల్మ్స్ డివిజన్ కాంప్లెక్స్ ప్రధాన ఫెస్టివల్ వేదిక వద్ద ఫిజికల్ రిజిస్ట్రేషన్ డెస్క్‌లు అందుబాటులో ఉంటాయి. డెలిగేట్ రిజిస్ట్రేషన్ ఫీజుగా 300 రూపాయలు లేదా రోజుకు 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తారు.

లవ్ స్టోరీ, బేతాబ్, అర్జున్, అంజామ్ లాంటి అనేక చిత్రాలతో రాహుల్ రావైల్ చలనచిత్ర దర్శకుడు, సంపాదకునిగా గుర్తింపు పొందారు. సన్నీ డియోల్, అమృతా సింగ్, పరేష్ రావల్, కాజోల్, ఐశ్వర్య రాయ్ బచ్చన్ జాన్ అబ్రహం వంటి అనేకమంది నటులను చలన చిత్ర రంగానికి పరిచయం చేశారు. 2017, 2018లో ఐఎఫ్ఎఫ్ఐ లో ఇండియన్ పనోరమకు అధ్యక్షత వహించిన రాహుల్ రావైల్ 2019లో జాతీయ చలనచిత్ర అవార్డుల జ్యూరీ అధ్యక్షునిగా వ్యవహరించారు. అనేక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో రాహుల్ రావైల్ పాల్గొన్నారు. రాహుల్ రావైల్ రచించిన పుస్తకం 'రాజ్ కపూర్ - ది మాస్టర్ ఎట్ వర్క్' విద్యార్థులకు పాఠ్య పుస్తకంగా పరిగణించబడుతుంది.

నింగ్ యింగ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన మరియు అవార్డు గెలుచుకున్న చైనీస్ చలనచిత్ర దర్శకుడు. చైనా క ఆరవ తరం చిత్రనిర్మాత కోటరీలో సభ్యురాలిగా గుర్తింపు పొందారు. బీజింగ్ త్రయంగా గుర్తింపు పొందిన ఫర్ ఫన్, ఆన్ ది బీట్, ఐ లవ్ బీజింగ్ వంటి చిత్రాలతో ఆమె గుర్తింపు పొందారు. ఇటీవలి దశాబ్దాలలో బీజింగ్‌లో వచ్చిన భారీ మార్పులను ఈ చిత్రాల ద్వారా ఆమె విశ్లేషించారు. చైనా చౌక కార్మికుల భారీ వలసలు ఆధారంగా రూపొందించిన రైల్‌రోడ్ ఆఫ్ హోప్ (2002) గ్రాండ్ ప్రిక్స్ దు సినిమా దు రీల్ మరియు పర్వెచువల్ మోషన్ (2005) అవార్డు గెలుచుకుంది అనేక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో చిత్రాన్ని ప్రదర్శించారు.

దిన్ముఖమెద్ 'దిమాష్' కనాతులీ కుదైబెర్గెన్ పాప్, క్లాసికల్ క్రాస్‌ఓవర్ జానపద ఒపెరాటిక్ పాప్ సంగీతంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన, ప్రతిభావంతులైన సంగీత కళాకారుడు. దిమాష్ అందించిన సంగీతం తూర్పు యూరప్ మరియు ఆసియా అంతటా ప్రసిద్ధి చెందింది. కజాఖ్స్తాన్ ( దిమాష్ మాతృదేశం ), చైనా , రష్యాతో సహా 120కి పైగా దేశాలలో దిమాష్ అభిమానులు ఉన్నారు . ఆరు అష్ట పదులు పలికించగల స్వరం కలిగి ఉన్న దిమాష్ ప్రేక్షకుల అభిమానానికి కారణమని చెబుతారు.

తన కథనాల ద్వారా అవార్డు గెలుచుకున్న చిత్రనిర్మాత మరియు సినీ విమర్శకురాలు గుల్బరా తోలోము షోవా. అనేక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో గుల్బరా తోలోము షోవా జ్యూరీ సభ్యురాలుగా వ్యవహరించారు. . ది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ క్రిటిక్స్, నెట్‌వర్క్ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ ఏషియన్ సినిమాలో ఆమె సభ్యురాలుగా ఉన్నారు . ఆమె కిర్గిజ్స్తాన్ సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వ శాఖలో సినిమాటోగ్రఫీ విభాగంలో ప్రముఖ నిపుణునిగా గుర్తింపు పొందారు. సినిమా రంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఆమె దేశ, విదేశాలలో గౌరవాలను అందుకుంది.

ఇవాన్ కుద్రియావ్ట్సేవ్ ఒక ప్రసిద్ధ పాత్రికేయుడు, నిర్మాత. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఎంపిక కమిటీ ఛైర్మన్గా, ది నేషనల్ అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ సభ్యునిగా ఇవాన్ కుద్రియావ్ట్సేవ్ వ్యవహరించారు.ఒక సినిమాటీవీ ఛానెల్ ఎడిటర్-ఇన్-చీఫ్‌గా ఇవాన్ కుద్రియావ్ట్సేవ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు రష్యా క చలనచిత్ర మార్కెట్‌లో నిపుణుడుగా గుర్తింపు పొందిన ఇవాన్ కుద్రియావ్ట్సేవ్ నిపుణుల మండలి అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. 2009 నుంచి ఇవాన్ రష్యా ప్రధాన న్యూస్ టీవీ ఛానెల్ రష్యా 24 లో వారానికోసారి ఫిల్మ్ ఇండస్ట్రీ న్యూస్ షో అయిన 'ఇండస్ట్రియా కినో'వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

మెహ్మద్‌సైద్ షోహియోన్ ప్రముఖ నటుడు, నిర్మాత మరియు రచయిత. 30 సంవత్సరాలుగా సంస్కృతి, రంగస్థల రంగంలో మెహ్మద్‌సైద్ షోహియోన్ పనిచేస్తున్నారు. వాటర్ బాయ్ (2021), ఫార్చ్యూన్ (2022), బచాయ్ హోబి (2020) వంటి చిత్రాలతో సినిమా, థియేటర్ మరియు నిర్మాణ రంగంలో 25 కంటే ఎక్కువ సినిమాలు, అనేక ప్రచురణలకు గుర్తింపు పొందారు. రిపబ్లిక్ ఆఫ్ తజికిస్తాన్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖలో మొదటి డిప్యూటీ మంత్రిగా పనిచేసిన మెహ్మద్‌సైద్ షోహియోన్ టెలివిజన్ మరియు రేడియో బ్రాడ్‌కాస్టింగ్ కమిటీ ఛైర్మన్ మరియు ప్రస్తుతం స్టేట్ ఎంటర్‌ప్రైజ్, టోజిక్‌ఫిల్మ్ డైరెక్టర్‌గా ఉన్నారు.

నటుడు 'గౌరవనీయ ఆర్టిస్ట్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్' (2001), ఆర్డర్ ఆఫ్ 'ఫ్రెండ్‌షిప్ (డస్లిక్) (2012), 'ఫర్ డిస్టింగ్విష్డ్ లేబర్' (2021) గౌరవ బిరుదు పొందిన విశిష్ట నటుడు మత్యకుబ్ సదుల్లయేవిచ్ మచ్చనోవ్ . 1977లో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ నుండి మత్యకుబ్ సదుల్లయేవిచ్ మచ్చనోవ్ పట్టభద్రుడయ్యాడు.

# పేదింటి ఆడబిడ్డలకు భరోసా కళ్యాణలక్ష్మి- ఎమ్మెల్యే దాసరి




కరీంనగర్, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా భరోసా ఇస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జూలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 24మంది లబ్ధిదారులకు రూ.24,02,784 విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరంగా మారిందన్నారు.

నిరుపేదల కళ్లల్లో ఆనందం చూసేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, పీఏసీఎస్ ఛైర్మెన్ వెంకటయ్య, ఏఎంసీ ఛైర్మెన్ చొక్కారెడ్డి, మండల కో ఆప్షన్ లాల్ మహమ్మద్, సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు నర్సింగ్ యాదవ్, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాలరావు, మండల అధికారులు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన్న. ఎంపీ రవిచంద్ర

హైదరాబాద్, జనవరి 24:పర్యావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపాన్ని, వాతావరణ కాలుష్యాన్ని పారదోలేందుకు పెద్ద ఎత్తున మొక్కల్ని నాటడం, నాటించడం, వాటిని పరిరక్షించడం అత్యవసరం చెప్పారు. రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ మొక్కల్ని నాటే,నాటించే,వాటి పరిరక్షించడాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోతున్నారని కొనియాడారు.

ఈవిధంగా ఇప్పటివరకు 17కోట్ల మొక్కల్ని నాటించిన,వాటిని పరిరక్షిస్తున్న సంతోష్ కుమార్ అభినందనీయులని రవిచంద్ర అన్నారు.మొక్కల్ని నాటే కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజుతో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కాపునాడు జాతీయ అధ్యక్షులు తాడివాక రమేష్ నాయుడు,మున్నూరు కాపు ప్రముఖులు కొండా దేవయ్య, సర్దార్ పుట్టం పురుషోత్తంరావు,ఆవుల రామారావు,ఉరుమడ్ల నర్సింహా,ఊసా రఘు,గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాగౌహతిలోని ఇండియా ఎనర్జీ వీక్ 2023 రన్ అప్ ఈవెంట్

న్యూఢిల్లీ, జనవరి 24:నుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ (ఎన్ఆర్ఎల్) మద్దతుతో కూడిన హైపర్-లోకల్ లాజిస్టిక్ స్టార్టప్ అయిన బైకోజీ ద్వారా ఈవీ స్కూటర్ల సముదాయాన్ని ప్రారంభించనున్న మంత్రులు

మూడు వెదురు నర్సరీలను ఏర్పాటు చేసేందుకు ఎన్ఆర్ఎల్ మరియు అస్సాం ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు ప్రముఖుల సమక్షంలో జరగనున్నాయి

భారత ప్రభుత్వ పెట్రోలియం ఉ సహజ వాయువు, హౌసింగ్ ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ ఎస్. పూరి, అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ మరియు పెట్రోలియం మరియు సహజ వాయువు, కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి సమక్షంలో గౌహతిలో ఇండియా ఎనర్జీ వీక్ (ఐఈడబ్ల్యూ) 2023కి సంబంధించిన రన్-అప్ ఈవెంట్‌కు అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర పెట్రోలియం మంత్రి గౌహతిలోని ఐకానిక్ ఎన్ఆర్ఎల్ సెంటర్ - నుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ (ఎన్ఆర్ఎల్) కార్పొరేట్ ఆఫీస్ బిల్డింగ్ ప్రారంభోత్సవంతో గౌహతి పర్యటనను ప్రారంభించి హోటల్ వివాంటాలో జరిగే ఐఈ డబ్ల్యూ కార్యక్రమంలో పాల్గొనను న్నారు. అస్సాం బయో-రిఫైనరీకి స్థిరమైన ప్రాతిపదికన వెదురును సరఫరా చేస్తున్న రైతులతో ఆయన సంభాషిస్తారు. ఇది మొదటి 2జీ బయో రిఫైనరీలో వెదురు బయో మాస్‌తో ఫీడ్‌స్టాక్‌గా నుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ అమలు చేస్తోంది.

అక్కడ నుండి మంత్రులు బైకోజీ ద్వారా ఈవీ స్కూటర్ల సముదాయాన్ని ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. ఇది ఎన్ఆర్ఎల్మద్దతు ఉన్న హైపర్-లోకల్ లాజిస్టిక్ స్టార్ట్-అప్. హైపర్‌లోకల్ డెలివరీ సెక్టార్‌లో అనేక రకాల ఉ ద్యోగ అవకాశాలతో ఆర్థికంగా అట్టడుగున ఉన్న కమ్యూనిటీలకు సాధికారత కల్పించడం మరియు సన్నద్ధం చేయడం స్టార్ట్-అప్ లక్ష్యం. పర్యావరణ అనుకూలమైన వెంచర్‌గా, వాతావరణ మార్పులు, ప్రణాళిక లేని పట్టణీకరణ మరియు పెరుగుతున్న కాలుష్య రేట్లు వంటి పర్యావరణ కారకాలను ఎదుర్కోవడానికి బైకోజీ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎంపికను కలిగి ఉంది. పునరుత్పాదక శక్తిని మాత్రమే ఉపయోగించి కార్బన్ ఉద్గార రహిత ప్రపంచాన్ని ఇది లక్ష్యంగా పెట్టుకుంది.

అనంతరం మూడు వెదురు నర్సరీలను ఏర్పాటు చేసేందుకు ఎన్ఆర్ఎల్ మరియు అస్సాం ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగే కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొంటారు.

ప్రతి నర్సరీ ఐదు హెక్టార్ల విస్తీర్ణంలో టిష్యూ-కల్చర్ చేయబడిన వెదురు మొక్కలు మరియు స్థూల విస్తరణ పద్ధతులను ఉపయోగించి మొక్కల సంఖ్యను పెంచడం కోసం కవర్ చేస్తుంది. ఈ మూడు నర్సరీలను అస్సాంలోని గోలాఘాట్, నాగావ్ మరియు సోనిత్‌పూర్‌లలో ఏర్పాటు చేయనున్నారు.

వెదురు పెంపకం అనేక సామాజిక ప్రయోజనాలను తెస్తుంది కాబట్టి దీనిని "గ్రీన్ గోల్డ్" అని పిలుస్తారు. దాని పెరుగుదల సమయంలో, వెదురు గాలి నుండి సిఓ2 ను గ్రహిస్తుంది మరియు ఓ2ని గాలిలోకి విడుదల చేస్తుంది. వెదురు చాలా వేగంగా పెరుగుతుంది కాబట్టి, కార్బన్ సింక్‌ను రూపొందించడానికి ఇది ఒక అద్భుతమైన సాధనం. ఒక హెక్టారు వెదురు తోట ఏడాదికి గాలి నుండి 17 టన్నుల సీఓ2ను గ్రహించగలదు. మూడు వెదురు నర్సరీలు 15,000 హెక్టార్ల విస్తీర్ణంలో నాటగలిగే మొక్కలను ఉత్పత్తి చేస్తాయి, తద్వారా 2.6 లక్షల టన్నుల సీఓ2ను పరిష్కరించే కార్బన్ సింక్‌ను సృష్టిస్తుంది.

ఐఈడబ్ల్యూ2023 భారతదేశ జీ20 ప్రెసిడెన్సీ క్రింద జరిగిన మొదటి ప్రధాన కార్యక్రమం; 2070 నాటికి భారతదేశ ఉద్గారాలను సున్నాకి తగ్గించాలని కాప్ 26లో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రతిజ్ఞను ఇండియా ఎనర్జీ వీక్ అనుసరిస్తుంది.

భారత ప్రభుత్వ పెట్రోలియం ఉ సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఏకైక అంతర్జాతీయ ఇంధన వారోత్సవం. పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌ల (పిఎస్‌యులు) భాగస్వామ్యంతో భారత ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో ఈ కార్యక్రమానికి మద్దతు ఉంది. అలాగే ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ (ఎఫ్ఐపిఐ) కార్యక్రమానికి అధికారికంగా మద్దతు ఇస్తోంది.

## మధ్యప్రదేశ్ ఓర్ఛాలో రూ. 6800 కోట్ల వ్యయంతో నిర్మించిన మొత్తం 550 కిమీల పొడవైన 18 జాతీయ హైవే ప్రాజెక్టులను ప్రారంభించిన శ్రీ నితిన్‌గడ్కరీ

న్యూఢిల్లీ, జనవరి 24:కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ మధ్యప్రదేశ్‌లోని ఓర్ఛాలో రూ. 6800 కోట్ల వ్యయంతో నిర్మించిన మొత్తం 550 కిమీల పొడవైన 18 జాతీయ హైవే ప్రాజెక్టులను ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి డాక్టర్ శ్రీ వీరేంద్ర కుమార్, కేంద్ర సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా బెట్వా వద్ద వంతెన నిర్మించాలన్న స్థానిక ప్రజల ఆకాంక్ష నెరవేరిందని శ్రీ గడ్కరీ అన్నారు. ఈ 665 మీటర్ల పొడవైన వంతెనను రూ. 25 కోట్ల వ్యయంతో నిర్మించారని తెలిపారు. టూలేన్ పేవ్డ్ షోల్డర్ బ్రిడ్జ్ (రోడ్డు పక్కన వేసిన వంతెన), ఫుట్‌పాత్ నిర్మాణంతో ఓర్ఛా, ఝాన్సీ, తికంగఢ్ మధ్య అనుసంధానత అన్నది మెరుగుప డుతుందని అన్నారు.

పోవై, ఓర్ఛా, హర్‌పల్‌పూర్, కొథి పథారియా కలా, పట్నా తమౌలి, జెస్సో, నాగౌద్ ఉ సాగర్ లింక్ రోడ్ బైపాస్‌లు నగరంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సాగర్ గ్రీన్‌ఫీల్డ్ లింక్ రోడ్డు భోపాల్ నుంచి కాన్పూర్ మధ్య దూరాన్ని 21 కిమీ మేరకు తగ్గిస్తుంది. సతాయ్ ఘాట్ ఉ చౌకా నుంచి ఎంపి/ యుపికి మోహరీ ద్వారా వెళ్ళవచ్చు. సరిహద్దుల వరకు 4 లేన్ వైడెనింగ్ (విస్తరింపు) అన్నది ప్రయాణ సమయాన్ని బాగా తగ్గిస్తుం దని ఆయన అన్నారు.సాగర్ సిటీ, ఛత్తర్‌పూర్ నగరం, గఢాకోటా లలో ఫ్లైఓవర్ల నిర్మాణం అన్నది ట్రాఫిక్ జామ్ సమస్యను పరిష్కరిస్తుందని ఆయన వెల్లడించారు.

మధ్యప్రదేశ్‌లోని ఓర్ఛా, ఖజురాహో, పన్నా, చిత్రకూట్,తికంగఢ్, సాంచీ వంటి పర్యాటక ప్రదేశాలకు చేరుకోవడానికి సులువైన అనుసంధానత ఉంటుందని శ్రీగడ్కరీ తెలిపారు. భోపాల్-కాన్పూర్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణంతో సిమెంటు, ఖనిజాల రవాణా సులభతరం అవుతుందని, వాటికయ్యే ఖర్చు తగ్గుతుందని వివరించారు. కారిడార్ నిర్మాణంతో, భోపాల్, నుంచి కాన్పూర్, లక్నో, ప్రయాగరాజ్, వారణాసి మధ్య అనుసంధానత మెరుగుపడుతుందన్నారు. తికంగఢ్ నుంచి ఓర్ఛాకు పేవ్ షోల్డర్ (ప్రధాన రహదారి పక్కన ట్రాఫిక్ రద్దీ సమయంలో ఉపయోగించేందుకు అదనపు రోడ్డు) వేసిన 2-లేన్ రోడ్డు ట్రాఫిక్‌ను సురక్షితం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గడ్కరీ బమిత నుంచి సత్నాకు రూ. 2000 కోట్ల వ్యయంతో 105 కిమీల పొడవైన 4 లేన్ హరిత క్షేత్ర రోడ్డు నిర్మాణాన్ని శ్రీ గడ్కరీ ప్రకటించారు. ఈ రోడ్డు నిర్మాణంతో తికంగఢ్, పన్నా, ఛత్తర్‌పూర్, ఖజురాహో, బాంధవ్‌గఢ్ నేషనల్ పార్క్ వంటి పర్యాటక స్థలాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# అండమాన్ నికోబార్ ద్వీపాల్లో పేరులేని 21 దీవులకు పరమవీర చక్ర గ్రహీతలపేరిట నామకరణం!



న్యూఢిల్లీ, జనవరి 24:అండమాన్-నికోబార్ దీవులలో పేరులేని 21 పెద్ద దీవులకు 21 మంది పరమవీర చక్ర అవార్డు గ్రహీతల పేరిట నామకరణం చేసే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీపంలో నిర్మించనున్న, నేతాజీకి అంకితం చేసిన జాతీయ స్మారక నమూనాను కూడా ప్రధానమంత్రి ఆవిష్కరించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. పరమవీర చక్ర అవార్డు గ్రహీతలు సుబేదార్ మేజర్ రిటైర్డ్ (గౌరవ కెప్టెన్) యోగేంద్ర సింగ్ యాదవ్, సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్, నాయబ్ సుబేదార్ బానా సింగ్లను, ఇతర సైనికుల కుటుంబ సభ్యులను ఆయన సత్కరించారు. అండమాన్-నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డి.కె. జోషి సహా పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ, దేశంలోని త్రివిధ దళాలకు ఈ ఇది ఎంతో ముఖ్యమైన రోజని అన్నారు. సైనికుల పరాక్రమాన్ని, ధైర్యసాహసాలను గౌరవిస్తూ వారి పేర్లతో దీవులకు నామకరణం చేయడం ఇంతకు ముందు ఏ దేశంలోనూ జరగలేదన్నారు. ఈ రోజు, మన పరమవీర చక్ర అవార్డు గ్రహీతలను శాశ్వతంగా స్మరించుకోవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషి త్రివిధ దళాలకు చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. నేడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో నేతాజీ బస చేసిన అండమాన్ నికోబార్ దీవుల్లోని సుభాష్ ద్వీపంలో ఆయన స్మారక చిహ్నం నిర్మించాలని కూడా ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు అండమాన్ నికోబార్ దీవుల స్వాతంత్ర్య స్మృతులను దేశం మొత్తానికి అనుసంధానం చేస్తాయని, ఈ నిర్ణయాలు భారతదేశంలోని యువతలో యుగాల తరబడి దేశభక్తిని, శౌర్యాన్ని నింపుతుందని శ్రీ షా అన్నారు.

ఒక్కోసారి ఒక్కో ప్రాంతం అందరి దృష్టిని ఆకర్షిస్తుందని కేంద్ర హోంమంత్రి అన్నారు. 1857 స్వాతంత్ర్య విప్లవం తరువాత, బ్రిటిష్ వారు స్వాతంత్ర్య సమరయోధులను నిర్దాక్షిణ్యంగా హింసించడం ప్రారంభించినప్పుడు, ఈ అండమాన్ మరియు నికోబార్ దీవులలో, మన విప్లవకారులను సెల్యులార్ జైలులో ఉంచారని, ఆ సమయంలో అండమాన్-నికోబార్ ప్రాంతం స్వాతంత్ర్య సమరయోధులను తల్లిలా అక్కున చేర్చుకుని ఓదార్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి సెల్యులార్ జైలు గొప్ప యాత్రాప్రాంతమని దేశ విముక్తి కోసం నేతాజీ చేసిన కృషి వల్ల 'ఆజాద్ హింద్ ఫౌజ్' దేశంలోని ఈ ప్రాంతాన్ని స్వాతంత్ర్యంతో గౌరవించిందని, నేతాజీ ఈ ద్వీపంలో మొదటిసారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని ఆయన అన్నారు.

సెల్యులార్ జైలు కారణంగా అండమాన్-నికోబార్ దీవుల ప్రాంతం ఇప్పటికే స్వాతంత్ర్య పుణ్యభూమిగా, యాత్రాస్థలంగా మారిందని, అప్పుడు నేతాజీ ఈ పవిత్ర భూమికి విముక్తి కలిగించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని కేంద్ర హోం మంత్రి అన్నారు. నేతాజీ అడుగుజాడల్లో షహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్, సుభాష్ ద్వీప్ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నామకరణం చేశారని, దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి పోరాడిన వారి పేరిట మీద 21 ద్వీపాలకు నామకరణం చేశారని ఆయన అన్నారు. ఈ సాహసవంతుల పేర్లను నేడు 21 దీవులకు పెట్టడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారి శౌర్య పరాక్రమాలకు తగిన గౌరవం ఇచ్చారని అమిత్ షా అన్నారు. యావత్ భారతదేశ చరిత్రను ఎప్పుడు లిఖించినా, ఈ సంఘటన సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసమానమైన కృషి చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా నేడు సుభాస్ స్మారక చిహ్నంపై కూడా ప్రకటన చేసినట్టు అమిత్ షా తెలిపారు. దేశ విముక్తి కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ కోల్‌కతా నుంచి బెర్లిన్ వరకు మైనస్ 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో పూర్తి ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య 15,000 కిలోమీటర్లు ప్రయాణించారని, అయితే దురదృష్టవశాత్తు ఆయన కృషిని అణగదొక్కేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని అన్నారు. కానీ వీరులు తమకు గుర్తింపుకోసం ఎవరిపైనా ఆధారపడరని, గుర్తింపు వారి ధైర్యంతో ముడిపడి ఉందని చెబుతారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన జాతి గర్వించదగ్గ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని 'కర్తవ్య పథం'లో ఏర్పాటు చేశామని చెప్పారు. జనవరి 23వ తేదీని పరాక్రమ్ దివస్‌గా ప్రకటించామని, ఇక తరతరాలు ప్రజలు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పించేందుకు వీలుగా సుభాష్ ద్వీప్‌ను సుభాష్ చంద్రబోస్ స్మారక చిహ్నంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఈ రోజు ప్రకటించామని కేంద్ర హోంమంత్రి తెలిపారు. ప్రధాని తీసుకున్న ఈ రెండు నిర్ణయాలకు యావద్దేశం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అమిత్ షా అన్నారు.

సెల్యులార్ జైల్లో విప్లవకారుల స్మారకార్థం నిర్మించాల్సిన అమర జ్యోతి అసంపూర్తిగా మిగిలిపోయిందని, అయితే, వారికి యుగాలపాటు నివాళులు అర్పించేందుకు అమరజ్యోతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత ప్రభుత్వం పూర్తి చేసిందని అమిత్ షా తెలిపారు. నేడు, మేజర్ సోమనాథ్ శర్మ నుండి సుబేదార్ మేజర్ యోగేంద్ర సింగ్ యాదవ్ వరకు దేశంలోని ఈ వీర సైనికులను ఎప్పటికీ చిరస్మరణీయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చారని, దీని నుంచి అనేక తరాలు స్ఫూర్తి పొందగలవని, దేశభక్తి మరియు ధైర్య విలువలను అన్ని తరాలు అలవర్చుకుంటాయని ఆయన అన్నారు.

ఈ రోజు సుభాష్ ద్వీపంలో నేతాజీ స్మారక చిహ్నాన్ని ప్రకటించినట్లు అమిత్ షా తెలిపారు. దీంతోపాటు మ్యూజియం, రోప్‌వే, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, అమ్యూజ్‌మెంట్ పార్క్, తినుబండారాల ఏర్పాట్లు కూడా చేయనున్నారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకుని అనేక తరాలపాటు ప్రజలు స్ఫూర్తిని పొందేలా ఈ స్మారక చిహ్నాన్ని అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు. నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015 నుంచి రక్షణ దళాల పటిష్టత కోసం అనేక చర్యలు తీసుకున్నామని, ఒక ర్యాంకు ఒకే పెన్షన్ (వన్ ర్యాంక్ వన్ పెన్షన్) సమస్య పరిష్కారమైందని, సైనిక పరిపాలనా వ్యవస్థలో చారిత్రక మార్పులు చేశామని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి తెలిపారు. సైనిక పరిపాలనా నిర్మాణం, వ్యవస్థను స్వయం సమృద్ధిగా మార్చడానికి ఎంతో కృషి జరిగిందని, అధునాతన ఆయుధాలు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థతో త్రివిధ దళాలను సన్నద్ధం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈరోజు, 21 మంది పరమవీర చక్ర గ్రహీతల పేరిట 21 దీవులకు నామకరణం చేయడం ద్వారా వారిని సముచిత రీతిన గౌరవించుకున్నట్టు తెలిపారు. ఈ రెండు నిర్ణయాలు భారతదేశ యువ తరానికి మరిన్ని యుగాలపాటు దేశభక్తి, ధైర్యసాహసాల సందేశాన్ని, విలువలను అందిస్తాయని అమిత్ షా అన్నారు.

# గుజరాత్ కాండ్లా దీనదయాళ్ పోర్టులో రూ.270 కోట్ల విలువైన ప్రాజెక్టు పనుల ప్రారంభం, శంకుస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 24:కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈ రోజు గుజరాత్‌లోని కాండ్లాలోని దీనదయాళ్ పోర్టులో రూ. 270 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కాండ్లాలోని దీనదయాళ్ పోర్టులో రూ.73.92 కోట్ల వ్యయంతో చేపట్టిన అయిల్ జెట్టీ నెం.7 ప్రారంభించారు. ఎం.ఒ.పి.ఎస్.డబ్ల్యు శాఖ సహాయ మంత్రి శ్రీ శంతను ఠాకూర్, ఎం.ఒ.పి.ఎస్.డబ్ల్యు శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద్ నాయక్ మరియు ఇతర సీనియర్ ప్రముఖుల సమక్షంలో దీనిని ప్రారంభించారు. ఈ జెట్టీ లిక్విడ్ హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని 2.00 ఎంఎంటీపీఏలకు పెంచుతుంది. దీంతో ప్రధానంగా వంటనూనెల వర్తకానికి ఇది దోహద పడుతుంది. భవిష్యత్ అవసరాలను తీరుస్తుంది మరియు నౌకల టర్న్-అరౌండ్ సమయాన్ని తగ్గిస్తుంది. ఈ టి-ఆకారపు జెట్టీ 110 మీ. పొడవు మరియు 12.40 మీ. వెడల్పు మరియు 65000 డి.డబ్ల్యూటీ మరియు 14 మీటర్ల లోతు వరకు గతపెద్ద పరిమాణంలో నౌకలను నిర్వహించగలదు.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణ దశలో దాదాపు 1000 మందికి పైగా పరోక్షంగా మరియు దాదాపు 250 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తుంది. ఆయిల్ జెట్టీ 8 నుండి 11 వరకు బ్యాకప్ ఏరియా అభివృద్ధికి సంబంధించిన మూడు ప్రాజెక్టులకు పునాది రాయి వేశారు. ఈ మూడు అభివృద్ధి పనుల వ్యయం రూ. 98.41 కోట్లు; దీనికి తోడు రూ. 67 కోట్ల వ్యవయంతో చేపట్టి?న ఎల్.సి.236బీ నుండి సి.జె-16 వరకు 4 లేన్ల రహదారి అభివృద్ధి పనులు; రూ. 39.66 కోట్ల వ్యయంతో కార్గో జెట్టీలో గోపురం ఆకారంలో స్టోరేజీ షెడ్ నిర్మాణ పనులకు కూడా శ్రీ సోనోవాల్ పునాది రాయి వేశారు. ఈ సందర్భంగా శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టులు పోర్ట్ మౌలికసదుపాయాలు దాని లాజిస్టిక్స్ పనితీరును పెంపొందించడంతో పాటు దాని మొత్తం లోతట్టు ప్రాంతాలకు మొత్తం ఆర్థిక వృద్ధిని పెంచుతాయి. నౌకల టర్నరౌండ్ సమయంలో మరింత మెరుగుదల మరియు కార్గోను వేగంగా తరలించడంతోపాటు ఓడరేవు యొక్క కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని కూడా ఆయా అభివృద్ధి పనులు మెరుగుపరుస్తాయి. కార్గో హ్యాండ్లింగ్‌లో దీనదయాళ్ పోర్ట్ దేశంలోనే నంబర్ వన్ పోర్టా ఉంది అని అన్నారు, తాజా ప్రాజెక్టు పనుల ద్వారా దీని సామర్థ్యం మరింతగా పెరుగుతుందని, ఇది మొత్తం ప్రాంతానికి ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

రూఫింగ్ ప్యానెల్లు యాంత్రికంగా సీమ్ చేయబడి ఉంటాయి (ఇంటర్‌లాక్డ్) మరియు రంధ్రాలు, గింజలు, బోల్ట్ అతివ్యాప్తి మరియు సీలాంట్లు లేకుండా ఉంటాయి, దాదాపుగా సున్నా నిర్వహణను నిర్ధారిస్తాయి.

ఈ నిర్మాణం సంప్రదాయ రూఫింగ్ సిస్టమ్‌తో పోలిస్తే 50% వరకు ఆర్థికంగా ఉంటుంది.

భారతదేశంలోని పోర్ట్ సెక్టార్ అభివృద్ధికి తన నిబద్ధతలో భాగంగా ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ గుజరాత్ రాష్ట్రంలో సాగరమాల కార్యక్రమం కింద 57,000 కోట్లతో రూ. 74 ప్రాజెక్టులను గుర్తించింది. ఇందులో 15 ప్రాజెక్టులు రూ. 9,000 కోట్లు పూర్తయ్యాయి; రూ. 25,000 కోట్లు కంటే ఎక్కువ విలువైన 33 ప్రాజెక్టులు. అమలులో ఉన్నాయి. 26 ప్రాజెక్టులకుసంబంధించి రూ. 22,700 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టులను కేంద్రీయ మంత్రిత్వ శాఖలు, ప్రధాన నౌకాశ్రయాలు, రాష్ట్ర సముద్ర తీర బోర్డులు మరియు ఇతర రాష్ట్ర ఏజెన్సీలు అమలు చేస్తున్నాయి.

# 'పీపుల్స్ డైరీ' క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

## - హాజరైన టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)బృందం

ఖమ్మం, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): ప్రజాచైతన్యంతో పాటు సంచలనాత్మక కథనాలకు కేంద్ర బిందువు పీపుల్స్ డైరీ పత్రిక అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం వీడియోస్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో పీపుల్స్ డైరీ 2023 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. నిష్పక్షపాత కథనాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు, బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి, ప్రచారానికి ఈ పత్రిక పెద్దపీట వేస్తున్నదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధిగా నిలిచిన ఈపత్రిక ఎన్నోసమస్యల పరిష్కారానికి కృషిచేస్తు మార్గదర్శిగా నిలిచిందన్నారు. అలాంటిఈ పత్రిక అనతికాలంలోనే అందరి ఆధార అభిమానులను చూరగొన్నదని, నిప్పుకనిక వంటి పీపుల్స్ డైరీ, క్యాలెండర్ను తాను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ డైరీ బ్యూరో బండి కుమార్, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి జానీ పాషా, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, టెంజూ నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు



రాజేంద్రప్రసాద్, యం. కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, బిక్కి గోపి, బోయిన కృష్ణ, పిన్ని సత్యనారాయణ, పానకాలరావు, మోహన్, జక్కుల వెంకటరమణ, వెంపటి నాయుడు, యాదగిరి, యాకుబ్ పాషా, మనోహర్, ఖాసీం, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలుచేస్తాం

## - జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నా భుజస్కంధాలపై ఉంది
## - టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్) అభినందన కార్యక్రమంలో స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగసభలో, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లక్షలాదిమంది ప్రజల సమక్షంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు నెల రోజుల్లో కేటాయిస్తామన్న భరోసాను నాతో పాటు ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీష్ రావుకు అప్పగించిన విషయాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తన భుజస్కంధాలపైనే ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించాలని ఇచ్చిన హామీని ఖమ్మం జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన కృషికి ఫలితంగా టీయూడ బ్ల్యూజె (టీజేఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధానకార్యదర్శి చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి జర్నలిస్టులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఇచ్చిన అస్యూరెన్స్ ను తూచా తప్పకుండా పాటించేందుకు ఆర్థిక శాఖామంత్రి హరీష్ రావు సహకారంతో ఇండ్ల స్థలాల కేటాయింపు పూర్తిచేస్తామన్నారు. గతంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజ (టీజేఎఫ్) బహిరంగసభలో, ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణ సమక్షంలోనే ఇండ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వ స్థలం చాలకపోతే ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసైనా ఇండ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

ఇంత హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ కు మనం అందరం కృతజ్ఞతలు తెలపాలని మంత్రి సూచించారు. ఇప్పటికే జర్నలిస్టులకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్ లకు సూచించినట్లు మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాల కేటాయింపులో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలతో ప్రణాళికను తయారు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ స్థల కేటాయింపుతో పాటుగా నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాత మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు మార్గదర్శకాలు చేసి నియోజకవర్గాల వారిగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం టీయూడ బ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల కోరిక.. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో నెరవేరుతున్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజూ నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్ నాయకులు రాజేంద్రప్రసాద్, టి ఎస్ చక్రవర్తి, ఎస్కె జానీపాషా, యం. కోటేశ్వరరావు, బిక్కి గోపి, బోయిన కృష్ణ, పిన్ని సత్యనారాయణ, మోహన్, ఆర్ కె, జక్కుల వెంకటరమణ, బండి కుమార్, జి కుమార్, వెంపటి నాయుడు, యాదగిరి, వెంకటేశ్వర్లు, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలోనే పొత్తులపై స్పష్టత

జగిత్యాల జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: పొత్తులపై మరోసారి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలోనే పొత్తులపై స్పష్టత వస్తుందని జనసేనాని తేల్చిచెప్పారు. కొండగట్టు లో వారాహి వాహనానికి పవన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఓట్లు చీలకూడదన్నదే నా అభిప్రాయం. మాతో అందరూ కలిసి రావాలి. ప్రతిపక్షాలను అణిచివేయడానికే జీవో నెం.1 తీసుకొచ్చారు. వైసీపీ కి విశ్వాసం సన్నగిల్లుతోంది. 175 సీట్లు వస్తాయన్న నమ్మకం ఉంటే ఇవన్నీ ఎందుకు చేస్తున్నారు. నారా లోకేశ్, నా పర్యటనకు అడ్డంకులు సృష్టిస్తే వారికి నమ్మకం లేనట్లే కదా?, దావోస్ పర్యటనలో ఏపీ గురించి అందరికీ తెలిసిందే కదా..?, బీజేపీతో పొత్తు కొనసాగుతోంది. బీజేపీ తో ఇప్పుడు కలిసే ఉన్నాం. ఎవరు కలిసి వచ్చినా రాకపోయినా ముందుకెళ్తాం. లేదంటే ఒంటరిగా ఎన్నికలకు వెళ్తాం. కొత్త పొత్తులు కుదిరితే కొత్తగా వెళ్తాం. వారం రోజుల్లో ఎన్నికలు ఉంటే పొత్తులపై మాట్లాడొచ్చు. కానీ ఇప్పుడు ఎన్నికలు లేవు కదా?." అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

బిఆర్ఎస్‌పై ఏమన్నారంటే...

తెలంగాణ అభివృద్ధి కోసం కూడా జనసేన పనిచేస్తుంది. తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో పనిచేస్తా. కేసీఆర్ బీఆర్ఎస్ పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నా నేల తల్లి. తల్లికి నా పాదాభివందనం. తెలంగాణ నాకు పునర్జన్మ ఇచ్చింది. నా తెలంగాణ కోసం పని చేస్తా. తెలంగాణ మార్పు కోసం జనసేన పని చేస్తుంది. తుది శ్వాస వరకు తెలంగాణ, తెలుగు రాష్ట్రాల కోసం పని చేస్తా." అని జనసేనాని చెప్పుకొచ్చారు.

# మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్, జనవరి 23(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన ఎరుకలి సమ్మయ్య ను తెలంగాణ రాష్ట్ర ఏ ఐ సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధిష్టానం మేరకు పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ అంబాల శివకుమార్, మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియచేసినారు.

నన్ను నియమించిన అధిష్టానం ఆదేశాల మేరకు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేంతవరకు కష్టపడుతూ, మనస్ఫూర్తిగా పనిచేస్తానని తెలియ జేశారు.

# జీ 20-చీఫ్ సైన్స్ అడ్వైజర్స్ రౌండ్ టేబుల్ (ఉ20-అూంఫీ) ఏర్పాట్ల కోసం ప్రణాళికా సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 24:ప్రతిపాదిత ఉన్నత-స్థాయి జీ 20-చీఫ్ సైన్స్ అడ్వైజర్స్ రౌండ్‌టేబుల్(ఉ 20-అూంఫీ) కోసం ఎజెండా అంశాలు మరియు ప్రణాళికను చర్చించడానికి రౌండ్‌టేబుల్ ఏర్పాట్ల కోసం ప్రణాళికా సమావేశం శుక్రవారం, 2023 జనవరి 20, 2023న ఆన్‌లైన్ మోడ్‌లో జరిగింది

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయంలోని సైంటిఫిక్ సెక్రటరీ డాక్టర్ (శ్రీమతి) పర్వీందర్ మైనీ సమావేశానికి అధ్యక్షత వహించారు. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, కొరియా, మెక్సికో, నెదర్లాండ్స్ (ఆహ్వానించిన దేశం), రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ అధికారులు పాల్గొని, ఈ రౌండ్ టేబుల్ (ఉ20-అూంఫీ) కోసం పరస్పర ఆసక్తి ఉన్న అంశాలపై వారి వ్యాఖ్యలు సూచనలను అందించారు

సమగ్ర ఆరోగ్యం, అందుబాటులోకి విద్వాంసుల శాస్త్రీయ జ్ఞానం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు శాస్త్రీయ డేటా బదిలీ అనేవి జీ 20-సీ ఎస్ ఏ ఆర్ కోసం చర్చ సమయంలో ఉద్భవించిన చర్చనీయాంశ సూచిక.జీ 20-సీ ఎస్ ఏ ఆర్ భారతదేశం జీ 20 అధ్యక్ష స్థానం హోదాలో రూపొందించబడిన ప్రభుత్వం నుండి ప్రభుత్వ స్థాయి చొరవ. ప్రపంచ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన విధాన సమస్యల పై ఉద్దేశపూర్వకంగా చర్చించడానికి మరియు అభివృద్ధి చేయడానికి జీ 20 సభ్య దేశాలకు చెందిన చీఫ్ సైన్స్ అడ్వైజర్‌లను మరియు వారి సమానమైన స్థాయి ప్రతినిధులను, అలాగే ఆహ్వానించబడిన దేశాలను ఒకచోట చేర్చడం ఈ చొరవ యొక్క ప్రేరణ. ఈ చొరవ సమర్థవంతమైన మరియు పొందికైన విశ్వ శాస్త్ర విజ్ఞాన సలహా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో కూడా సహాయపడుతుంది.

ఈ జీ 20-సీ ఎస్ ఏ రౌండ్‌టేబుల్ టలు శాస్త్రీయ పరిశోధన, సాంకేతికత అభివృద్ధి మరియు విస్తరణకు సంబంధించి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అలాగే తెలిసిన సమస్యలకు పరిష్కారాలను చర్చించడానికి మరియు సాధించడానికి సమర్థవంతమైన వేదికగా ఉంటాయి. జీ 20-సీ ఎస్ ఏ చొరవ ప్రధాన జీ 20 చట్రం కింద ఇతర వర్కింగ్ గ్రూప్‌లు చొరవలను పూర్తి చేస్తుంది మరియు పరస్పర దోహదకారి అవుతుంది.

"జీ 20 చీఫ్ సైన్స్ అడ్వైజర్స్ రౌండ్‌టేబుల్‌ని ఏర్పాటు చేయడం ద్వారా, మేము ప్రపంచ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన విధాన సమస్యలను చర్చించడానికి సమర్థవంతమైన సంస్థాగత ఏర్పాటును సాధించాలనుకుంటున్నాము; మరియు ప్రపంచ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ఆవరణం ఎదుర్కొంటున్న సరిహద్దు సమస్యలకు అన్నింటికీ కాకపోయినా కొన్ని ప్రభావవంతమైన పొందికైన పరిష్కారాలు చూపాలను కుంటున్నం" అని సమావేశంలో భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయంలోని సైంటిఫిక్ సెక్రటరీ డాక్టర్ పర్వీందర్ మైని అన్నారు.

భారతదేశం జీ 20 అధ్యక్ష స్థానం హోదా సమయంలో, రెండు ఉన్నత-స్థాయి జీ 20- సీ ఎస్ ఏ ఆర్ సమావేశాలు నిర్వహించనున్నారు. మొదటి జీ 20- సీ ఎస్ ఏ ఆర్ సమావేశాలు మార్చి 26-28, 2023లో హైదరాబాద్‌లో మరియు 2వ జీ 20- సీ ఎస్ ఏ ఆర్ సమావేశాలు 2023 ఆగస్టు 27-29 మధ్య బెంగళూరులో జరగనున్నాయి.

# పార్కులకు నిలయం...ఖమ్మం

**-ఒకప్పుడు మురికి కూపం నేడు ఆహ్లాదాన్ని పంచే పార్కులు**
**- 11 కిలోమీటర్ల మేర విస్తరించిన గోళ్ళపాడు ఛానల్ పై10పార్కులు**
**- సకల సౌకర్యాలు.. సకల క్రీడలు, సకల వసతులతో ప్రజలకు ఆహ్లాదం**
**- రాజకీయాలకు అతీతంగా పార్కులకు తెలంగాణ వైతాళికులు పేర్లు**
**- మంత్రి నిర్ణయాన్ని హర్షిస్తు కృతజ్ఞతలు చెప్తున్న ప్రజలు**



ఖమ్మం, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో మరిన్ని పార్కులు కొలువయ్యాయి. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజన్ తో గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణతో మురికి కూపంలా ఉన్న ఖమ్మం మూడవ పట్టణంకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దీనితో ఇక్కడ ఉండేందుకు కూడా ఇష్టపడని ప్రజలు నేడు ఇక్కడ చిన్న స్థలం కొనేందుకు పోటీ పడుతున్నారు. ఒకప్పుడు ఇక్కడ నివాసం ఉండాలంటే ముక్కు మూసుకుని జీవించే దుస్థితి నుండి నేడు మాది త్రీ టౌన్ అని సగర్వంగా చెప్పుకునే స్థాయికి 3 టౌన్ ను అభివృద్ధి చేశారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గోళ్ళపాడు ఛానల్ ను ఆదునికరించి చేతులు దులుపుకోకుండా వాటిని ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో దానిపై అనేక సదుపాయాలతో ప్రజలకు నిత్యం ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పొందాలని ఆకాంక్షించారు. దాదాపు 11కిలోమీటర్ల నడివి ఉన్న ఛానల్ కింద పెద్ద పెద్ద పైప్ లైన్ లు అమర్చి నగరంలోని వర్షపు నీరు, మురుగు నీరు అండర్ గ్రౌండ్ ద్వారా ప్రవహించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మున్నేరు లో కలిసే విధంగా ప్రణాళికలు చేసి పూర్తి చేశారు. దీనితో పాటు ఆయా వర్షపు నీరుతో మున్నేరు ఒడ్డున సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్టిపి) ను నెలకొల్పి అక్కడ నీరు శుద్ది చేసి నగర ప్రజలు అందించే అద్భుత కార్యక్ర మాన్ని చేపట్టారు.

ఆధునీకరించిన గోళ్ళపాడు ఛానల్ అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలకు గురికాకుండా అక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆయా పార్కులను ఏర్పాటు చేశారు. రూ.100 కోట్లతో ఖమ్మం త్రీ టౌన్ లోని గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించి దానిపై దాదాపు 11 కిలోమీటర్ల మేర అండర్ డ్రైనేజ్, అండర్ సివేజ్ ట్రీట్ మెంట్ వాటర్ కోసం పైప్ లైన్ ఎర్పాటు చేయడం జరిగింది. ఆయా ఛానల్ పై దాదాపు 10 పార్కులు నిర్మించడం జరిగిందని, దాదాపు 4 పార్క్ లు పూర్తి కాగా ఇంకా ఆరు పార్క్ లు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

ఆయా పార్కులలో బాస్కెట్ బాల్, షటిల్, మెగా చేస్ బోర్డు, స్కేటింగ్ రింక్స్, గ్రీనేరీ, చిల్డ్రన్స్ పార్క్, ఆట వస్తువులు, పంచతత్వ పార్క్, ఫౌంటైన్స్, వాకింగ్ ట్రాక్స్, త్రాగు నీరు, పబ్లిక్ టాయిలెట్స్, పార్క్ ముఖ ద్వారంలో ఆర్చ్ లు, బల్లాలు, పట్టణ ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్ లు, తదితర వసతులను కల్పించారు.

ఆయా పార్కులకు తెలంగాణ వైతాళికులు ప్రొఫెసర్ జయశంకర్ సార్, కాళోజీ నారాయణ రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, మంచికంటి రామకృష్ణ రావు, పద్మశ్రీ వనజీవి రామయ్య, రజబ్ అలీ తదితరుల పేర్లను పెట్టి రాజకీయాలకు అతీతంగా పేర్లను నామకరణం చేశారు. ఈ చర్యలతో త్రీ టౌన్ ప్రజలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారికి సదా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కొనసాగుతున్న ఆయా పార్కు పనులను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి పరిశీలించారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ ధరణి, తహసిల్దార్ శైలజ, కార్పొరేటర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

# జనసేనలోకి కన్నా లక్ష్మీనారాయణ?

గుంటూరు జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఈ నేపథ్యంలో కన్నా లక్ష్మీనారాయణ గుంటూరులో ఇటీవల తన ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించడం కలకలం రేపింది. భవిష్యత్ పరిమాణాలపై ఆయన వారితో చర్చించినట్టు సమాచారం. జనసేన పార్టీలో చేరాలనే యోచనలో కన్నా లక్ష్మీనా రాయణ ఉన్నట్టు వార్తలు వస్తున్నా యి.దివంగత నేత వంగవీటి మోహాన్రంగా అనుచరుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన కన్నా లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు (1989 1994 1999 2004) కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొం దారు. 2009లో గుంటూరు పశ్చిమ నుంచి విజయం సాధించారు. ఇలా వరుసగా ఐదుసార్లు గెలిచిన రికార్డు సొంతం చేసుకున్నారు.నేదురుమల్లి జనార్ధన్రెడ్డి కోట్ల విజయభాస్కర్రెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి రోశయ్య కిరణ్కుమార్రెడ్డి మంత్రివర్గాల్లో సుదీర్ఘకాలంగా మంత్రిగా కన్నా లక్ష్మీనారాయణ పనిచేశారు. 2014లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి తొలిసారి ఓడిపోయారు. 2019 ఎన్నికల ముందు వైఎస్సార్సీపీలోకి చేరడానికి నిర్ణయించుకుని.. చివరి నిమిషంలో బీజేపీ తీర్థం పుచ్చుక ున్నారు.దీంతో ఆయనకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఆ పార్టీ అధిష్టానం నియమించింది. కన్నా లక్ష్మీనారాయణ ప్రస్తుత బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు సైతం కాపు సామాజికవర్గానికి చెందినవారే.

అయితే బీజేపీ అధ్యక్షుడిగా కన్నా లక్ష్మీనారాయణ అంత చురుగ్గా పార్టీని నడిపించలేకపోయారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆ పార్టీ అధిష్టానం ఆయనను పదవి నుంచి తప్పించి సోము వీర్రాజుకు పదవిని కట్టబెట్టింది. కన్నాకు జాతీయ స్థాయిలో పదవి లభిస్తుందని వార్తలు వచ్చినా అవి నిజం కాలేదు. దీంతో కొంత కాలం సైలెంట్గా ఉన్న కన్నా ఎట్టకేలకు పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్టు గాసిప్స్ వినిపిస్తున్నాయి.అందులోనూ జనసేన? టీడీపీ పొత్తు ఖాయమని అంటున్నారు. ఈ నేపథ్యంలో జనసేనలో చేరితే సులువుగా విజయం సాధించవచ్చని కన్నా భావిస్తున్నారు. అలాగే సామాజిక సమీకరణాలు కలిసి వస్తే మరోసారి మంత్రి కావచ్చనే భావనలో ఉన్నారు. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నుంచి కన్నా లక్ష్మీనారాయణ జనసేన తరపున బరిలోకి దిగుతారని అంటున్నారు. మరికొద్ది రోజుల్లో జనసేనలో చేరడానికి ఆయన ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెబుతున్నాం. జనవరి 26న కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరతారని అంటున్నారు. దీనికి సంబంధించిన ప్రాథమిక చర్చలు ముగిశాయని సమాచారం. ప్రస్తుతం సత్తెనపల్లి ఎమ్మెల్యేగా అంబటి రాంబాబు ఉన్నారు. అంబటి సైతం కాపు సామాజికవర్గానికి చెందినవారే. మరోవైపు కన్నా లక్ష్మీనారాయణ కూడా కాపు సామాజికవర్గానికే చెందినవారే కావడంతో సత్తెనపల్లి పోరు ఆసక్తి రేపనుంది.

# ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

**-మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,..సత్యవతి రాథోడ్ పిలుపు**



నిర్మల్ జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నేటి బాలలే రేపటి పౌరులని ఉన్నత చదువులు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, అటవీ,పర్యావరణ, న్యాయ,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్లు పిలుపునిచ్చారు. ఉన్నతమైన చదువులతో గొప్ప పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన బేటీ బచావో- బేటీ పడావో అవగాహన,సంతకాల సేకరణ కార్యక్రమంలో మంత్రులు పాల్గొని సంతకాలు చేశారు. అనంతరం బ్రోషర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. బాలికలందరూ తమ చదువు మీద శ్రద్ధపెట్టి చదవడం ద్వారా తల్లి దండ్రుల నమ్మకాన్ని పొందాలని చెప్పారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పాదయాత్ర చేసే ముందు లోకేష్ ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీల పట్ల తన అజెండాను ప్రకటించాలి

**-జాతీయ బిసి సంక్షేమ సంఘం ఢిల్లీ ప్రోగ్రాం ఇంచార్జి కర్రి వేణు మాధవ్**

అరసవిల్లి జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )నారా లోకేష్ పాదయాత్ర చేసే ముందు ాఅ,ాా,ఃఅ మైనార్టీల పట్ల తన అజెండా ఎంటో ప్రకటించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఢిల్లీ ప్రోగ్రాం ఇంచార్జి కర్రి వేణు మాధవ్ డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ ప్రోగ్రాం ఇన్చార్జిగా నూతన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో అరసవిల్లి శ్రీ సూర్యభగవానుడిని కర్రి వేణు మాధవ్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కర్రి వేణు మాధవ్ ,దేవి దంపతులు .ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ స్పష్టమైన ఎజెండా లేకపోతే ఆయన పాదయాత్ర హాస్యాస్పదం అవుతుందన్నారు.56 బీసీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి బీసీ కులాల ఆత్మ గౌరవం పెంచిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు...బీసీ కార్పొరేషన్ చైర్మన్ల గౌరవ వేతనం కూడా రూ. 2లక్షలకు పెంచి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని వేణు మాధవ్ కోరారు. నవరత్నాల వల్ల ఃఅ,ాఅ,ాా, మైనార్టీలు లకు ఎంతగానో లబ్ది చేకూరిందని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికలలో 65శాతం మంది ప్రజలు జగన్ కి జై కొట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీ ప్రోగ్రాం ఇన్చార్జిగా నూతన బాధ్యతలు అప్పజెప్పిన రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్.కృష్ణయ్య గారు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బీసీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని వేణుమాధవ్ తెలిపారు. జాతీయ ఃస్థాయిలో తనకున్న పరిచయాలతో ఆర్. కృష్ణయ్య గారి నాయకత్వంలో తనకు అప్పగించిన పదవికి వన్నె తెస్తానన్నారు.

# రాష్ట్రంలో ప్రజలు పూర్తి నిరాశ, నిస్పృహ, ఆందోళనలో ఉన్నారు

**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

మహబూబ్ నగర్ జనవరి 24 (ఎక్స్ ప్రెస్స్ న్యూస్ );: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండవ రోజు మంగళవారం కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జేపీ నాడ్డ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఈ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీ విజయ దుందుభి మోగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రజా సంగ్రామ యాత్రలో టీఆర్ఎస్ బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలందరిలో పూర్తి వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలు పూర్తి నిరాశ, నిస్పృహ, ఆందోళనలో ఉన్నారని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించే పార్టీ బీజేపీ అని ప్రజలు భావిస్తున్నారన్నారు. అన్ని వర్గాలు, ప్రతిపక్ష పార్టీలను అణిచివేయలన్నదే బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతమని, రాష్ట్రంలో మార్పు జరగాల్సిందేనని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబ పాలన రాచరిక పాలన కొనసాగుతోందని, అందుకే రామ రాజ్యం రావాలని ప్రజలు కోరుతున్నారని బండి సంజయ్ అన్నారు. దళిత బంధు పేరుమీద కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అమలుచేస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాలను నిర్వీర్యం చేసే పనిలో ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 50 వేల ఉద్యోగలకు నోటిఫికేషన్ వేస్తామని మాయమాటలు చెప్పడమే తప్ప ఇప్పటి వరకూ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలేదని దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల రూపాయల అప్పు రాష్ట్రంగా మార్చారని, కాళేశ్వరం పేరుమీద లక్ష కోట్లు అప్పు చేశారని ఆరోపించారు.

# శ్రీవారికి రెండు బంగారు పతకాల బహుకరణ

తిరుపతి, జనవరి 24 (నేటినిజం (ప్రతినిధి): తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి రెండు బంగారు పతకాలు తిరుపతికి చెందిన భక్తుడు మంగళవారం బహుకరించారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు రూ.7.80 లక్షల విలువ గల ఆభరణాలను ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మికి దాత అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, అర్చకులు బాలాజీ రంగాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 6 నుండి 10 వ తరగతి చదువుచున్న బాలికలకు నేటి నుండి ఒక మాసం పాటు కరాటే లో శిక్షణ




మెదక్, జనవరి 24(నేటినిజం ప్రతినిధి): ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుచున్న అఘాయిత్యాలు, అతాచారాలను ధైర్యంగా ఎదుర్కొనుటకు జిల్లాలోని 190 బాలికల పాఠశాలలలో 6 నుండి 10 వ తరగతి చదువుచున్న బాలికలకు నేటి నుండి ఒక మాసం పాటు కరాటే లో శిక్షణ ఇవ్వనున్నామని ఇందుకోసం ప్రతి పాఠశాలకు 5 వేల రూపాయల నిధులు ఇవ్వనున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. స్వీయ రక్షణతో పాటు తోటి వారిని కాపాడాలంటే ప్రతి మహిళా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొవాలని, సమాజంలో ధైర్యంగా జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. . జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా దృడంగా ఉండాలని, ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవరించాలని, ఎలాంటి పరిస్థితుల లో ఆత్మస్థైర్యం, గుండె నిబ్బరం కోల్పోరాదని సూచించారు. బాలికలు, మహిళల రక్షణ భద్రతకు ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమలుచేస్తున్నదని, ప్రతి ఒక్కరు హక్కులు ,బాధ్యతలు తెలుసుకోవాలని, సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజంలో రుగ్మతలను రూపుమాపవచ్చని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని బాలికలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని, స్వశక్తితో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు కరాటే విన్యాసాలతో ఆకట్టుకున్నారు

# సమాజంలో ఆడపిల్లలకు మేము అండగా ఉన్నాం

**-సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిణి ప్రియదర్శిని**




మెదక్, జనవరి 24(నేటినిజం ప్రతినిధి):సమాజంలో ఆడపిల్లలకు మేము అండగా ఉన్నామని ప్రతి ఒక్కరు భరోసా, ధీమా కల్పించాలని సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిణి ప్రియదర్శిని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంబోజిపల్లిలోని గీత ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ తో పాల్గొని జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షతను తొలగించి వారిని బతకానివ్వాలని, బతుకునివ్వాలని అన్నారు. యుక్త వయస్సులో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా విద్యావకాశాలు అందిపుచ్చుకొని పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలో రాణించాలనిసూచించారు. ఇప్పటికి సమాజంలో మహిళల పట్ల వివక్షత కొనసాగుతుందని, ఉన్నత చదువులు చదువుకున్న వారి ఆలోచనా విధానంలో కూడా మార్పు రావడంలేదని, ఇందుకు చక్కటి ఉదాహరణ తనకు ఇద్దరు ఆడపిల్లలే, కాగా రెండోది ఆడపిల్లేనా అంటున్నారని తెలిపారు. బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకొని విలువలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు, సమాజంలో చక్కని నడవడిక, ప్రవర్తనతో మెలగాలని సూచించారు. మహిళల రక్షణకు పోక్సో, ఐ.పి .సి. వంటి ఎన్నో చట్టాలు మార్పులు చేర్పులు చేస్తూ అమలు చేస్తున్నదని, ఇబ్బందులెదురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు అమలుపరుస్తున్నాదని, అట్టి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు సంబంధించి ప్రతి రోజు వస్తున్న వార్తలకు అధైర్యపడకుండా ధైర్యంగా ఎదుర్కొంటు ముందుకెళ్లాలని సూచించారు . బాలికలు సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నతంగా ఎదిగేలా సమాజం, కుటుంబం,తోటి వారు కూడా ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా నేషనల్ గర్ల్ చైల్డ్ డే బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు,వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, ఖో ఖో, కాదది వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, డీఈఓ రమేష్ కుమార్, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, మండల్ విద్యాధికారి నీలకంఠం, గీత ఉన్నత ఆపాటశా ప్రధానాచార్యులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు సంఘటితంగా ఉండాలి

**-గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేంద్ర నేత పిలుపు**



హైదరాబాద్ జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బొమ్మ నరేంద్ర పద్మశాలి ఆధ్వర్యంలో 62 వ కార్య వర్గ సమావేశం సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షులు బొమ్మ నరేంద్ర పద్మశాలి మాట్లాడుతూ సంఘటితంగా ఉండాలని పిలుపు నిచ్చారు.త్వరలో శాసన సభ ఎన్నికలు రానున్న దృష్ట్యా 1000 కుటుంబాలకు సభ్యత్వం యివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. కోర్ కమిటీ లో నూతనంగా కొందరిని తీసుకోవాలి, మార్చిలో2000 మందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాల్సి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశం లో గౌరవ సలహాదారులు దాసి లక్ష్మినారాయణ, దాస రాజేశ్వర్, కడియాల బల్రామ్, ప్రధాన కార్యదర్శి అల్లి గోవింద్, కోశాధికారి గోలి జనార్ధన్, ఉపాధ్యక్షులు బల్ల గీత, మహిళా అధ్యక్షురాలు బిల్ల దీపిక, కార్యదర్శి వంగరి సునిత, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పెండం సంతోష్, కార్యదర్శి జక్కి శ్రీహరి ఈసీ మెంబెర్స్ కంది ఈశ్వరయ్య, దూస స్వదేశీ, ఏలూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి ఎల్ ఐ సి శాఖ విజయోత్సవమ్

## -వరసుగా మూడవ సారి దేశంలో అత్యధిక పాలసీ పరంపర




హైదరాబాద్ జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):బీమా జాతీయకరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ నిర్వహించిన నూతన వ్యాపార పోటీలో భాగంగా కామారెడ్డి శాఖ దేశవ్యాప్తంగా అత్యిధిక పాలసీలు సాధించి అగ్రగామిగా నిలిచింది. ఈ పోటీని దిగ్విజయం చేసిన కార్యక్రమంలో ఏజెంట్ మిత్రులు, వికాస అధికారులు, బ్రాంచ్ మేనేజర్ , అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఏజెంట్లు సమైక్య నాయకుల కొండ భైరయ, కదం నారాయణ రావు, కిషోర్ చంద్, వికాస అధికారులు నేతలు ఈక్బాల్ అహ్మద్, చింత ప్రవీణ్, పెద్ది సందీప్, డివిజన్ సంయుక్త కార్యదర్శి మారుతి, బ్రాంచ్ మేనజర్ రామచంద్రం - తులసి రామ్, సహాయక బ్రాంచ్ మేనేజర్ హిమాన్స్ చౌహన్, అధికారులు శ్రీనివాస రావు, ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బిక్షపతి - శ్రీనివాస రావు,మరియూ సిబ్బంది మాట్లాడుతూ కామారెడ్డి శాఖ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తాము అన్ని, పాలసీ దారాలుకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం అన్నారు.

# మళ్లీ రూ.1,000 కోట్ల అప్పు తెచ్చిన వైసీపీ ప్రభుత్వం

అమరావతి జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వైసీపీ ప్రభుత్వం మళ్లీ రూ.1,000 కోట్ల అప్పు తెచ్చింది. మంగళవారం ఆర్బీఐ నిర్వహించే సెక్యూరిటీ బాండ్ల వేలం లో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొని సెక్యూరిటీలు అమ్మి రూ.1000 కోట్లు అప్పు తీసుకుంది. పదేళ్లకు 7.69 శాతం వడ్డీతో రూ.వెయ్యి కోట్ల సెక్యూరిటీ బాండ్ల వేలం వేసి రుణం తీసుకుంది. కేంద్రం ఇచ్చిన రూ.4,557 కోట్లలో ఇప్పటికే 3వేల కోట్లు ప్రభుత్వం వాడేసింది. మరో రూ.1,557 కోట్లకు మాత్రమే అవకాశం ఉంది. మరో వారం రోజుల్లో మళ్లీ వేతనాలు, పెన్షన్ల కోసం వెతుకులాటే.. జీతాలు, పెన్షన్లకు రూ.5,500 కోట్లు అవసరం అవుతుంది. కాగా ఇప్పటికే వేతనాలు, పెన్షన్లు, బకాయిలపై సీఎస్‌ను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# ప్రతి ఒక్కరికి ఓటు ప్రాముఖ్యత తెలియాలి.....!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జనవరి 24 (నేటి నిజం (ప్రతినిధి) ఓటు ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియాలని, ఓటు బలమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సమీకృత కలెక్టరేట్లో మహిళ ఉద్యోగులకు ఓటు విలువ, ప్రాముఖ్యతపై ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేసారు. పోటీలో పాల్గొన్న ఆయా శాఖల మహిళా ఉద్యోగులు జాతీయ ఓటరు దినోత్సవ తీమ్ పూర్తి స్థాయిలో ప్రస్ఫుటించేలా ఎవరికి వారు తమ ముగ్గులను వేసారు.

అన్ని ముగ్గులను పరిశీలించిన జడ్జిలు అత్యుత్తమ ముగ్గులు మూడింటిని ఎంపిక చేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్ బహుమతిని 25న జాతీయ ఓటరు దినోత్సవం నాడు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. రంగవల్లి పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులందరినీ ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఇట్టి కార్యక్రమానికి డి టి ఓ కవిత,డి.పి.ఆర్. ఓ. విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,పాడి పరిశ్రమ డిడి మురళి, ఎన్నికల విభాగపు సూపరిండెంట్ తిరుమల రావు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,వివిధ శాఖల మహిళా ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా తెలంగాణ పథకాలు అమలు కావాలన్నదే మా అభిలాష



హైదరాబాద్, జనవరి 24: సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని, అవి దేశమంతా అమలు కావాలన్నదే తమ అభిలాష అని కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు.

ఆ మూడు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో మంగళవారం భేటీ అయ్యారు. రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అనడానికి నిదర్శనమని ఈ సందర్భంగా వారు తేల్చిచెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిచడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు.

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రైతులు అత్యంత సంతోషంగా ఉన్నారని, ఇతర రాష్ట్రాల రైతులు కూడా కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలియజేశారు. రైతు సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, చేపడుతున్న పనులు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మార్పులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశంలో సమగ్ర మార్పు సాధ్యమని రైతు నేతలు స్పష్టం చేశారు.

రైతుల సంక్షమం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న కేసీఆర్ నాయకత్వంలో పని చేయడానికి రైతు నేతలు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు కవితతో చర్చలు జరిపారు. ఆయా రాష్ట్రాల్లోని రైతుల సమస్యలు కవిత దృష్టికి తీసుకొచ్చారు. గీత కార్మికుల సమస్యల పై కూడా చర్చించారు.

# వాతావరణ సమతుల్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది : ఎంపీ రవిచంద్ర



హైదరాబాద్, జనవరి 24:వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రకృతిని, భావితరాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కను నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపాన్ని, వాతావరణ కాలుష్యాన్ని పారదోలేందుకు మొక్కలు నాటడం, నాటించడం, వాటిని పరిరక్షించడం అత్యవసరమని పేర్కొన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ ఇప్పటివరకు 17 కోట్ల మొక్కల్ని నాటించడం అభినందనీయమని కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తితో మొక్కలను నాటించడం, వాటిని పరిరక్షించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కాపునాడు జాతీయ అధ్యక్షులు తాడివాక రమేశ్ నాయుడు,మున్నూరుకాపు ప్రముఖులు కొండా దేవయ్య, సర్దార్ పుట్టం పురుషోత్తంరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేబీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,అటవీ శాఖ సిబ్బంది ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# లోకేష్ పాదయాత్రపై ప్రభుత్వం తీరు సరైంది కాదు..: దూళిపాళ్ల

గుంటూరు జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (పాదయాత్ర పై ప్రభుత్వం తీరు సరైంది కాదని టీడీపీ సీనియర్ నేత దూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ నిబంధనలతో పోలీసులు పాదయాత్రకు అనుమతి ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. పాదయాత్రలకు అనుమతి అవసరం లేదని జగన్ రెడ్డి తల్లి విజయలక్ష్మి చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. లోకేష్ పాదయాత్రపై ప్రభుత్వం తీరు సరైంది కాదన్నారు. గతంలో జగన్ ఒళ్లు బలిసి పాదయాత్ర చేసారా..? అని ప్రశ్నించారు. కులాల వారిగా మంత్రులతో తిట్టించే పని చేస్తున్నారని, కేవలం తిట్టడం కోసమే మంత్రులు పని చేస్తున్నారని, వారి శాఖలలో ఏం జరిగుతుందో కూడా మంత్రులకు తెలియదని అన్నారు.ఏపీ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, లోకేష్ పాదయాత్రతో వైసీపీ అరాచకానికి స్వస్తి పలుకుతామని దూళిపాళ్ల నరేంద్ర అన్నారు. లోకేష్ యావగళం పాదయాత్ర నవశకానికి నాంది అని అన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని, ఏపీ పోలీసులపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. లోకేష్ పాదయాత్రపై వైసీపీ కుట్రలను ఎదుర్కొంటామన్నారు. టీడీపీ 40 లక్షల పసుపు సైనికులు లోకేష్‌కు అండగా ఉంటారని దూళిపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు.

# ఆడపిల్లల సంరక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యం : మంత్రి ఎర్రబెల్లి

జనగాం : తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లలకు సమానత్వం, సంరక్షణకు అనేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం చెన్నూరులో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బాలికల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేశారని తెలిపారు. బాలికల రక్షణకు, భ్రూణ హత్యల నివారణకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కట్టుదిటమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

ఆడపిల్లలపై దాడులు అమానుష ఘటనపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వెల్లడించారు. షి ? టీమ్స్, భరోసా కేంద్రాలు, సఖీ సెంటర్లు నెలకొల్పి అండగా నిలుస్తోంది అన్నారు. బాలికలు ప్రదర్శనలో మంత్రి కరాటే విన్యాసాలు చేయడం అందరిని ఆకట్టుకుంది.

# అంధత్వ నివారణే లక్ష్యంగా కంటి వెలుగు అమలు : విప్ ఆరెకపూడి గాంధీ




హైదరాబాద్, జనవరి 24: అంధత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగును అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ మయూరీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షల కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేవలం తెలంగాణలో కంటి వెలుగు కొనసాగుతున్నదన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ఈ పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని తెలిపారు. కంటి వెలుగుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని వెల్లడించారు. కేంద్రాలలో ఉచితంగా అందిస్తున్న కంటి వెలుగు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం ఆయన మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరీనగర్‌లో రూ. 20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల తోడ్పాటుతో అధిక నిధులను సమకూర్చుకుంటూ డ్రైనేజీ,తాగునీరు, రహదారులు, విద్యుత్ సహా ఇతర వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు.

# ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ గోలి మోహన్...



రాజన్న సిరిసిల్ల, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలోని ఫాజల్ నగర్ గ్రామంలో మేడారం లక్ష్మి ఇద్దరి కుమారులు అంగవైకల్యంతో బాధ పడుతుండడంతో వారి కుటుంబ పరిస్థితి దయనీయ స్థితిలో ఉండడంతో చలించి పోయిన డాక్టర్ గోలి మోహన్ వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేణు మాట్లాడుతూ డాక్టర్ గోలి మోహన్ వేములవాడ నియోజకవర్గంలో ఆపద గల ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటూ ప్రజల సేవ చేస్తున్నడన్నారు. ఫాజూల్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి సహకారం అందించినందుకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డ్ సభ్యుల కుమార్ మాట్లాడుతూ.. తమ గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు డాక్టర్ మోహన్ కు ఎల్లవేళలా గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా లక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాలుగా సహకరినందిస్తూ రాబోయే రోజుల్లో ఈ కుటుంబానికి కావలసినటువంటి సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తామన్నారు. గ్రామంలోని యువత చదువుకొని ఉద్యోగంలో ఉంటూ ఉన్నతమైన శిఖరాలకు ఎదిగి కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణు గ్రామ వార్డ్ మెంబర్స్ మరియు ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సంబంధించిన డాక్టర్ గోలి మోహన్ కు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.






# గుర్తింపు రద్దు చేస్తామంటూ ప్రభుత్వం బ్లాక్ మెయిల్ చేయడం తగదు

## -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

అమరావతి జనవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మెయిల్ చేయడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగుల గోడు ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు కూడా పట్టించుకోకపోతే ఎవరికి మొరపెట్టాలని ప్రశ్నించారు.

తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు గవర్నర్‌కు విన్నవించటం నేరమా అని నిలదీశారు. ఉద్యోగ సంఘాల నేతలు రాజకీయ అంశాలేవి ప్రస్తావించలేదు కదా అని అన్నారు. ఉద్యోగసంఘం నేత కె ఆర్ సూర్యనారాయణపై రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు, నిరంకుశ విధానాలు ఇకనైనా విడనాడాలని హితవుపలికారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం చిత్తశుద్ధి చూపాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

# యాదాద్రి ఆలయానికి 20 రోజుల ఆదాయం రూ. 1.84 కోట్లు శ్రీ

యాదాద్రి : శ్రీ యాదాద్రిలో కొలువైన శ్రీ లక్ష్మినరసింహ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టిని సారించి ఆలయాన్ని పునరుద్ధరించడంతో దేశంలోని నలుమూలల నుంచి భక్తులు యాదాద్రికి తరలివస్తున్నారు. 20 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలతో హుండీ ఆదాయం కోటీ 84 లక్షలు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వెల్లడించారు.

మిశ్రమ బంగారము 144 గ్రాములు, మిశ్రమ వెండి రెండుకిలోల 850 గ్రాములు వచ్చిందని తెలిపారు. అమెరికాకు చెందిన 1024 డాలర్లు, యూఏఈకి చెందిన 210 దిరామ్స్, ఆస్ట్రేలియాకు చెందిన 145 డాలర్స్, ఇంగ్లాండ్ కు చెందిన 20పౌండ్స్, కెనడాకు చెందిన 300డాలర్స్ , ఒమాన్ కు చెందిన ఒక బైసా,సింగపూర్కు చెందిన 15డాలర్స్, మెక్సీకోకు చెందిన 200 డాలర్లు భక్తులు హుండీలో వేశారని వివరించారు.

# ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

## - మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థ పు మాధవి రాజు

## -కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు







రాజన్న సిరిసిల్ల, జనవరి 24 (నేటినిజం ప్రతినిధి): జాతీయ బాలిక దినోత్సవాన్ని దినోత్సవం సందర్భంగా కిట్స్ కాన్వెంట్ స్కూల్లోవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన విద్యార్థిని ఆత్మ రక్షణ కోసం డబుల్ నాచక్ సెల్ఫ్ డిఫెన్స్ కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బాలికల రక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిందని, ఆడపిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ప్రతి నియోజకవర్గానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. ఆడపిల్లలు వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ను ఏర్పాటు చేయనైనదన్నారు.. మహిళల రక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ ని,ఉమెన్ హెల్ప్ లైన్,సఖి కేంద్రాలు,భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . అనంతరం కరాటేలోజాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ రక్షన్ వసిఫియా, అధ్యాపక బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.